
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 324, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 27 - ఫిబ్రవరి - 2026 , వెల రూ.5/-






## చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది.

ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది.



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ.. అమెరికా-ఇరాన్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఒకవైపు యుద్ధనౌకలను మొహరిస్తూ టెహ్రాన్‌పై మిగతా 2లో

## భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి.



భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు అత్యంత కీలకమైన ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు ప్రాజెక్టు భవిష్యత్తుపై సందేహాలు మొదలయ్యాయి. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపును సున్నాకు తగ్గించడంపై మిగతా 2లో

### దేశ యువత, ప్రజలకు దేశ యువత, ప్రజలకు

## రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

కేంద్రం పై తప్పుడు ప్రచారం.. కాంగ్రెస్ నాయకుల పై రామచందర్ రావు ఆగ్రహం

రాహుల్ గాంధీ ఆత్మపరిశీలన చేసుకో.. రామచందర్ రావు స్ట్రాంగ్ కౌంటర్

జీవితాలను నాశనం చేయొద్దు..

మూసీ ప్రాజెక్టు కోసం ఇళ్లను కూల్చివేయాలని చూస్తే బిజెపి అడ్డుగోడగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు.

మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



మూసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో ఆయన ఆ పార్టీ ఎమ్మెల్సీలు, అంజిరెడ్డి కొమురయ్య, మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, ఇతర నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది

సచివాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి , కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు.

తెలంగాణ విద్యావిధానంపైన ఃఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు.

జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే.

విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఆకునూరి మురళి చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది

కమిషన్ నివేదిక అందిన నేపథ్యంలో త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకించే అవకాశం ఉంది.

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి నూతన విద్యాపాలసీ రాష్ట్రంలో అమలులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### త్వరలో న్యూ

## ఎడ్యుకేషన్ పాలసీ

**సీఎం రేవంత్‌రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక**

**త్వరలోనే అమలు!**

**ఏమ్యాన్యుఫాక్చరింగ్ పవర్‌గా తెలంగాణ**

**రాష్ట్రాభివృద్ధికి మీ సహకారం కావాలి**



విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ తయారీ కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ తన నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి అందజేసింది .సచివాలయంలో విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ,మిగతా 2లో

## బాల్క సుమన్‌కు దక్కని ఊరట



- క్యాతనపల్లి ఘటనలో జైలులో ఉన్న బాల్క సుమన్
- పెండింగ్ లో ఉన్న కస్టడీ పిటిషన్
- ఈరోజు కస్టడీ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోనున్న కోర్టు
- చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో కాస్త నిరాశ ఎదురయింది.

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్‌కు న్యాయస్థానంలో మిగతా 2లో

### కక్షలు కట్టడం కాదు...

## ముందు ఆస్పత్రి కట్టు రేవంత్‌రెడ్డి

**కాళేశ్వరం' వెనక ఎంతో శ్రమ**

గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు రెడీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌కు మేం సిద్ధం: హరీశ్‌రావు

'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం.



'గోదావరి జలాలపై అసెంబ్లీలో మాట్లాడదామని సీఎం అంటున్నారు. ఈ సవాల్‌ను మేం స్వీకరిస్తున్నాం. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదనైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. మిగతా 2లో

### ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

## 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది.


**ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు**

'ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది'

ఇజ్రాయెల్: హోలోకాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులు

పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు.

ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు.



ఇజ్రాయెల్‌తో భారత్ పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. పలు ఒప్పందాలపై నరేంద్ర మోదీ-నెతన్యాహు సంతకాలు చేసుకున్నారు. ఇజ్రాయెల్ ప్రధానితో నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. భారత్‌లో పర్యటించాలని నెతన్యాహును ప్రధాని మోదీ ఆహ్వానించారు. మిగతా 2లో

### మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే...

## ఇరాన్ పై అమెరికా దాడి చేస్తుంది



- రెండు రోజుల ఇజ్రాయెల్ పర్యటనలో ఉన్న మోదీ
- మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై ఒవైసీ విమర్శలు
- మోదీ పర్యటన అనంతరం అంతర్జాతీయంగా పెను మార్పులు సంభవిస్తాయని వ్యాఖ్య

భారత విదేశాంగ విధాన చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించబడింది. మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



- జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, వివిధ శాఖల లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు.
- ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క తో పాటు కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారుమిగతా 2లో

కుమ్మెర ఘటన మాటలకందని విషాదం

ఈ కేసులో హంతకులను కాపాడటం సిగ్గుచేటు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్

నిందితులను కాపాడే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు.

ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు.

ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు.

అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ రాజ్యం అంట ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.

శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు.

### ఒరిజినల్ గాంధీలు ఒకప్పుడు ఉండేవారు..

## ఇప్పుడెవరూ లేరు

**తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయి**

**పసిగుడ్డు ఏం పాపం చేసింది?**

**బాధిత కుటుంబంతో కలిసి మాట్లాడుతున్న కేటీఆర్**

ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అని భరోసా ఇచ్చారు. అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు.



ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా భూదాన్ భూ బాధితులను కలిసి పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇదే స్థలంలో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీకు ఇల్లు కట్టిస్తాం.. ఇది నా బాధ్యత అనిమిగతా 2లో

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతాం



- 6 గ్యారంటీలు, 420 హామీల అమలు తేదీ ప్రకటించాలి
- పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు.
- పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారే రక్ష అని అన్నారు.

పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయంలో కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ ప్రత్యేక పూజలు చేశారు. మిగతా 2లో

# చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలా?

ఒత్తిడి పెంచుతున్న అగ్రరాజ్యం..మరోవైపు దౌత్యపరమైన హెచ్చరికలతో ఇరాన్ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మా సైనిక చర్యలను సీరియస్‌గా తీసుకోండంటూ ఇరాన్‌కు సూచించారు.. ఈ హెచ్చరిక అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది.ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జేడీ వాన్స్ ఇరాన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చెత్త పాలకుల చేతుల్లో అణ్వాయుధాలు ఉండటం ప్రమాదానికే ప్రమాదం అంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా చర్చలకు పిలుపును ఇవ్వడాన్ని తమ బలహీనతగా భావించవద్దని, సైనిక చర్యకు సంబంధించి తాము చేసే హెచ్చరికలను ఇరాన్ చాలా సీరియస్‌గా తీసుకోవాలని హెచ్చరించారు. ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దౌత్య మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నారని.. కానీ ఆయన వద్ద సైనిక పరమైన మరిన్ని ఎంపికలు సిద్ధంగా ఉన్నాయని వాన్స్ గుర్తు చేశారు. ఆ ఎంపికలను ప్రయోగించడానికి ట్రంప్ సుముఖంగా లేరని.. అయితే పరిస్థితి చేయి దాటితే ఏ చర్యకైనా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

జెనీవాలో మూడో రౌండ్ చర్చలు..

ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ.. దౌత్య మార్గాలను మూసివేయకూడదని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. అణు ఒప్పందానికి సంబంధించి ఇప్పటికే రెండు రౌండ్ల చర్చలు పూర్తి కాగా.. గురువారం జెనీవాలో మూడో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నాయి. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తన అధికారుల బృందంతో ఇప్పటికే జెనీవా చేరుకున్నారు. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ నేతృత్వంలోని అమెరికా ప్రతినిధుల బృందంతో ఇరాన్ చర్చలు జరపనుంది.

ఒప్పందం కుదిరేనా?

టెహ్రాన్‌తో ఒక మంచి ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఇంకా ఉందని జేడీ వాన్స్ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్ తన అణ్వాయుధ ఆకాంక్షలను పక్కన పెట్టి, అమెరికా షరతులకు అంగీకరిస్తేనే ఇది సాధ్యం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. యుద్ధనౌకల నీడలో జరగబోయే ఈ చర్చలు పశ్చిమాసియా భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఒకవేళ చర్చలు విఫలం అయితే.. పశ్చిమాసియాలో మరో భారీ యుద్ధం తప్పదనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

# భారత కేంద్ర బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఇరాన్

ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.హిందూ మహాసముద్రాన్ని మధ్య ఆసియాతో అనుసంధానించే ఈ బంగారు ముఖద్వారం విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం నిరాశపరిచిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ వ్యాఖ్యానించారు.గత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు కోసం మొదట రూ.100 కోట్లు కేటాయించి, ఆ తర్వాత సవరించిన అంచనాల్లో దాన్ని రూ.400 కోట్లకు పెంచిన కేంద్రం, ఈసారి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దౌత్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ ఆరోపణలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. తాము నిధులు నిలిపివేయలేదని, 10 ఏళ్ల ఒప్పందంలో భాగంగా చెల్లించాల్సిన 120 మిలియన్ డాలర్ల మొత్తాన్ని ఇప్పటికే పూర్తిగా చెల్లించేశామని స్పష్టం చేసింది. అందువల్ల ప్రస్తుతానికి కొత్తగా నిధులు కేటాయించాల్సిన అవసరం లేదని వివరించింది.

# బాల్క సుమన్‌కు దక్కని ఊరట

కష్ట నిరాశ ఎదురయింది. క్యాతనపల్లి ఘటనలో అరెస్టై జైలులో ఉన్న ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల జిల్లా కోర్టులో ఆరోజు కూడా వాదనలు జరగలేదు. అయితే, పోలీసుల తరఫున దాఖలైన కస్టడీ పిటిషన్ ఇంకా పెండింగ్‌లో ఉండటంతో, బెయిల్ వ్యవహారంపై తదుపరి విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది. లంచ్ మోషన్ అనంతరం కస్టడీ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం తీసుకోనుంది. బాల్క సుమన్ తరఫున న్యాయవాది రాజశేఖర్ కోర్టులో గట్టి వాదనలు వినిపించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. సుమన్ అరెస్టు ప్రక్రియలో సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలను పోలీసులు పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ప్రభుత్వ అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, కావాలనే బీఆర్ఎస్ నేతలను జైలు పాలు చేసిందని ఆమె వివరించారు.మరోవైపు, కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని విచారించాల్సిన అవసరం ఉందని, అందుకే కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టును కోరారు. క్యాతనపల్లి ఉదంతంలో బాల్క సుమన్ పాత్రపై మరింత లోతైన విచారణ జరపాల్సి ఉందని వారు వాదించారు. ఈ క్రమంలో బెయిల్ పిటిషన్‌పై విచారణను కోర్టు రేపటికి వాయిదా వేసింది.

# మోదీ ఇజ్రాయెల్ పర్యటన ముగిసిన వెంటనే...
## ఇరాన్ పై అమెరికా దాడి చేస్తుంది

రెండు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అక్కడ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఇజ్రాయెల్ పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించిన తొలి భారత ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించారు. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మరో స్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు. అయితే, ఈ చారిత్రాత్మక పర్యటనపై స్వదేశంలో రాజకీయ వేడి రాజుకుంది. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని పర్యటన తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రధాని మోదీ పర్యటన ముగిసిన వెంటనే అంతర్జాతీయంగా పెను మార్పులు సంభవించే అవకాశం ఉందంటూ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీ పర్యటన ముగిసిన వెంటనే ఇరాన్ పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా గాజాలో జరుగుతున్న మారణహోమానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాన కారకుడని... అటువంటి వ్యక్తిని ప్రధాని మోదీ కౌగిలించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ పర్యటన భారతదేశానికి పాలస్తీనా పట్ల ఉన్న దశాబ్దాల మద్దతును దెబ్బతీసేలా ఉందని ఒవైసీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో భారత్ అనుసరించిన తటస్థ మద్దతు వైఖరిని ప్రధాని పక్కన పెడుతున్నారని ఆయన విమర్శించారు.

# జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో
# కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతాం

దీనిలో భాగంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారే రక్ష అని అన్నారు. ఆ దేవాలయాన్ని తాము అధికారంలోకి వచ్చాక గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తామన్నారు. హిందుత్వమే తమ ఎజెండా అని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఎంఐఎం కోసమే జీహెచ్‌ఎంసీ ముక్కలు చేశారని,. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధి చెబుతామన్నారు. శాంతి భద్రతలు కాపాడాలి... కానీ బాన్సువాడలో ఎంఐఎం ఒత్తిడితో బీజేపీ కార్యకర్తలు, హిందూ వాహిని కార్యకర్తలను అరెస్టు చేశారంటూ బండి సంజయ్ మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఏ రోజు నుంచి అధికార కాంగ్రెస్ అమలు చేస్తుందో..వాటికి ఎంత ఖర్చవుతుందో చెప్పి అములు తేదీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. 'రాష్ట్రంలో అధికారానికి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇచ్చిన హామీల్లో 10 శాతం కూడా అమలు చేయనందుకు సిగ్గన్పించడం లేదా సీఎం గారూ? డూప్లికేట్ గాంధీ కుటుంబానికి రూ.వెయ్యి కోట్లు పంపాలనే శ్రద్ధే తప్ప మీకు ప్రజా సమస్యలు పట్టవా'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.'రాష్ట్ర మంత్రివర్గంలో డూప్లికేట్ గాంధీ కుటుంబానికి పంపాల్సిన రూ.వెయ్యి కోట్ల నిధుల సేకరణపైనే చర్చ జరుపుతున్నారా'అని ఎద్దేవా చేశారు. డూప్లికేట్ గాంధీ కుటుంబానికి మూటలు పంపి పదవులు కాపాడుకోవాలనే తాపత్రయమే తప్ప 6 గ్యారంటీల అమలుపై ఎన్నడైనా చర్చించారా అని సోమవారం ఒక ప్రకటనలో నిలదీశారు. ఆరు గ్యారంటీల అమలుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ఉద్యమించి హామీలను పూర్తిచేసేలా ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని హెచ్చరించారు.మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలు సాధ్యాసాధ్యాలపై కేబినెట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు. 'మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇస్తామని చెప్పి రెండున్నరేళ్లు అయ్యింది. ఆ డబ్బులు ఎందుకు ఇవ్వడం లేదు? రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెన్‌ఫిట్స్ చెల్లించకపోవడంతో 61 మంది చనిపోయినా మీలో చలనం లేదా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలు, పెండింగ్ బకాయిలు అందక ఇబ్బంది పడుతున్నా మీకు పట్టదా? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలివ్వకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు, వేలాది యాజమాన్యాలు అల్లాడుతున్న సంగతి మర్చిపోయారా'అని ప్రశ్నించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే విధంగా సిద్ధం చేయాలని, వివిధ శాఖల లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క ) అన్నారు. ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క తో పాటు కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంత్రి వివిధ శాఖల అధికారులతో మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులతో గృహ ప్రవేశాలు చేయించాలని, పూర్తయిన ఇండ్లకు డబ్బులు వెంటనే చెల్లించాలని ఆదేశించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ఆదివాసి పూజారులతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, సలహాల మేరకు పటిష్టమైన మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని అన్నారు. జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా జంపన్న వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం కోసం నిపుణులతో సర్వే నిర్వహించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మూడు నెలలు వేసవి కాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ప్రజల అభివృద్ధి కోసం వెచ్చించాలని, ములుగు జిల్లా కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించే విధంగా అభివృద్ధి పరచాలని అన్నారు.

# త్వరలో న్యూ ఎడ్యుకేషన్ పాలసీ..

కమిషన్ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యావిధానంపైన ఎడ్యుకేషన్ పాలసీ ఫర్ తెలంగాణ పేరుతో ఉన్న నివేదికను సీఎంకు అందజేశారు. కాగా, జాతీయ విద్యా విధానం తరహాలోనే తెలంగాణలోనూ త్వరలోనే ప్రత్యేక విద్యా విధానం తీసుకురాబోతున్నామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. విద్యా విధానం కోసం ఇప్పటికే ఒక ఉన్నతస్థాయి కమిటీని నియమించామని, త్వరలోనే ఆ పాలసీని అమలులోకి తీసుకొస్తామని చెప్పారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యంతో సెప్టెంబరు 2024లో ప్రత్యేక తెలంగాణ విద్యా కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆకునూరి మురళి చైర్మన్‌గా ఏర్పాటైన ఈ కమిషన్ పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యత మెరుగుదల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల అభివృద్ధి వంటి అంశాలపై నివేదికలు సమర్పిస్తూ విద్యా సంస్కరణలకు కృషి చేస్తోంది. కమిషన్ నివేదిక అందిన నేపథ్యంలో త్వరలోనే తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకించే అవకాశం ఉంది. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి నూతన విద్యాపాలసీ రాష్ట్రంలో అమలులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.రాష్ట్రాన్ని మ్యాన్యుఫాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. అడోబ్ సీఈఓ, తెలంగాణ రైజింగ్‌2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ బుధవారం సీఎం రేవంత్‌ను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్థిక వ్యవస్థపై ఏఐ టెక్నాలజీ విప్లవ ప్రభావం, రాబోయే రోజుల్లో ఈ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో సీఎం చర్చించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని సీఎం కోరారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మహా అద్భుతం అన్నారని.. తాము వచ్చినప్పటి నుంచి ఒక్క చుక్క ఎత్తిపోయలేదని చెప్పారు. అయినా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయకుండా ఉపయోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసిన గత ప్రభుత్వం మిగతా ప్రాజెక్టులను గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్న మాట వాస్తవమే అయినా, వేల కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టును అలాగే వదిలేయలేమని చెప్పారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా నిపుణుల కమిటీ సూచనల మేరకు కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో వాడుకలోకి తెస్తామని ప్రకటించారు. ఉమ్మడి వరంగల్‌లో పర్యటించిన రేవంత్‌రెడ్డి.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో కలిసి ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెంలో దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఇంటెక్‌వెల్ వద్ద మోటార్లను సందర్శించిన ఆయన.. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పాయింట్ వద్ద ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం రేవంత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 80 వేల పుస్తకాలు చదివామని చెబుతున్న జ్ఞానవంతులు ఆనాడు 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. రెండు మూడేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భూసేకరణే అసలు సమస్యగా మారిందని, ఫలితంగా ప్రాజెక్టుల అంచనాలు కూడా పెరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లు పాలించిన వాళ్లు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేంది కాదన్నారు. ఎన్ని ఇబ్బందులెదురైనా ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తామని, దేవాదుల ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కోసం జూన్ 2లోపు రూ.600 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు 2001లో రూ.6,000 కోట్ల అంచనాతో ప్రారంభమై ప్రస్తుతం రూ.18,500 కోట్లకు పెరిగిందని, ఆ మేరకు బడ్జెట్‌లోపే అన్ని అంచనాలను ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మార్చిలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, అధికారులతో దేవాదులపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒక నెలలోపు దేవాదుల పంపులను మరమ్మతు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడుతూ అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, గత ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహకరిస్తున్నామనే ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. తెలంగాణకు సంబంధించిన నీటి హక్కుల విషయంలో ప్రభుత్వం రాజీ పడదని చెప్పారు.

# ఒరిజినల్ గాంధీలు ఒకప్పుడు ఉండేవారు.. ఇప్పుడెవరూ లేరు

భరోసా ఇచ్చారు. అక్రమ కూల్చివేతల గురించి శాసనసభ, శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమా? అని ప్రశ్నించారు. శత్రుదేశం మీద దండయాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో పేదల మీద దాడి చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం తప్పు చేయకపోతే ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావులను ఇక్కడికి రమ్మనండి అని సవాల్ చేశారు. ఏ తప్పు జరగక పోతే ఆర్డీవోను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు.. ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకడిని బలి పశువు చేసి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.60 ఎకరాలపై ముగ్గురు మంత్రుల కన్ను పడింది. నోటీసులు కూడా ఇవ్వకుండా పేదలను రోడ్డున పడేశారు. అక్రమ సంపాదన కోసం భూదాన్ భూములపై కన్నేశారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులూ మాయగాళ్లే. ప్రజలు, అధికారుల మధ్య చిచ్చు పెడుతున్నారు. పట్టాలు సక్రమమే.. కాంగ్రెస్ నేతల బుద్ధే వంకర. దేశంలో ఒకప్పుడు ఒరిజినల్ గాంధీలు ఉండేవారు. ఇప్పుడు డూప్లికేట్ గాంధీలు ఉన్నారు. కచ్చితంగా ఇళ్ల కూల్చివేత పాపం ముగ్గురు మంత్రులే. పేదల ఉసురు వారికి తప్పకుండా తగులుతుంది అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ఈరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన కేటీఆర్ మాట్లాడుతూ, ఈనాటికీ కులం పేరు మీద దాడులు దారుణమని అన్నారు.రెండేళ్ల చిన్నారికి కులం తెలుసా, మతం తెలుసా, పసిగుడ్డు ఏం అడిగిందని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ ఘటనకు కారణమైన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నారి ప్రాణాలు తీసిన వారికి ఎవరూ అండగా నిలవవద్దని అన్నారు.నిందితులను కాపాడేయత్నం సిగ్గుమాలిన చర్య అన్నారు. వారు ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ.1 కోటి పరిహారం చెల్లించాలని కేటీఆర్ అన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడి ఘటనలో హంతకులను కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కుమ్మెర జాతరలో జరిగిన ఘటన మాటలకు అందని విషాదం అని చెప్పారు. రెండు నెలల పసిగుడ్డు ఏం పాపం చేసిందని దుర్మార్గంగా ప్రవర్తించారని మండిపడ్డారు. శిశువు మరణిస్తే కూడా హత్యకేసు పెట్టకపోయుముదుమేంటని ప్రశ్నించారు. హంతకులను కాపాడాలనుకునే ప్రతిఒక్కరూ దోషులేనని, ఇందులో సీఎం, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఎవరున్నా దోషులేనని అన్నారు. బుధవారం నాగుర్కర్నూల్ జిల్లా కేంద్రంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు.

మానవత్వానికే మచ్చ..

కుమ్మెరలో నిరుపేద కుటుంబంపై దాడి ఘటన మానవత్వానికే మచ్చగా కేటీఆర్ అభివర్ణించారు. ఈ ఘటనను రాజకీయం చేసేందుకు తాము రాలేదని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అడిగే బాధ్యత ప్రజలందరిపై ఉందని స్పష్టం చేశారు. మల్లన్న దర్శనం కావాలని అడిగినందుకు ఒక వ్యక్తిపై 20 మంది దాడిచేయడం అధికార అహంకారమేనని చెప్పారు. విచక్షణ లేకుండా ఒకడు కాలితో తన్నితే రెండు నెలల పాప చనిపోయిందని తెలిపారు. ఈ కేసును పోలీసులు సుమోటోగా తీసుకోవాల్సింది పోయి.. ఫిర్యాదు ఇస్తే సరిగా రాసివ్వలేదని ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాప తల్లి న్యాయం కోసం రోడ్డెక్కే పరిస్థితి రావడం దారుణమైన విషయం అన్నారు.పసిపాపకు కులం, మతం, అధికారం గురించి ఏం తెలుసని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటన గురించి తెలిశాక ఒక తండ్రిగా తల్లడిల్లిపోయానని ఆవేదన చెందారు. 8 మందిపై హత్యకేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే శిక్షపడే దాకా ఉద్యమం ఆపబోమని, అసెంబ్లీలో నిలదీస్తామన్నారు. బాధిత కుటుంబానికి రూ.కోటి పరి హారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రూ.లక్ష చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. కేటీఆర్ వెంట ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడి ఉన్నారు.

# కక్షలు కట్టడం కాదు...ముందు ఆస్పత్రి కట్టు రేవంత్‌రెడ్డి

ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందాంఅని శాసనసభలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇటీవల ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో దేవాదుల ఎత్తిపోతల పంప్‌హౌస్ పరిశీలన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు. వరంగల్‌లో 24 అంతస్తులతో నిర్మితమవుతున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ తదితరులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ...దేవాదుల పనులు చేయడం చేతగాక మంత్రులకో డెడ్ లైన్, ముఖ్యమంత్రికో డెడ్‌లైన్ పెడుతూ దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కార్ ఆగమాగం చేస్తోందన్నారు. రోజుకో డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టులో అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదన్నారు. రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? అని మండిపడ్డారు. మొన్న ఉత్తమ్ రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయన్ను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, తర్వాతి సమీక్షలో ఆయన్ను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమేనన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే.. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను కావాలనే నత్తనడకన సాగిస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సిందని, వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు పూర్తి చేసి ప్రారంభించకపోతే బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతామని ప్రకటించారు. జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడిటేషన్లు ఇవ్వాలన్నారు.తెలంగాణ కలల ప్రాజెక్టు కాళేశ్వరం రూపుదిద్దుకోవడం వెనుక కఠినమైన శ్రమ, అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా చూసుకోవాలన్న మంచి ఉద్దేశం ఉన్నాయని నీటిపారుదలశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టుకు విన్నవించారు. మహారాష్ట్రతో వివాదాలు, న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా ఈ ప్రాజెక్టు డిజైనింగ్ జరిగిందని తెలిపారు. అందువల్ల ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలని కోరారు. ఘోష్ రిపోర్ట్‌ను కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ హైకోర్టులో వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. హరీశ్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదనలు ప్రారంభించారు. 2005లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును ప్రతిపాదించిందని, అది ఆచరణ సాధ్యం కాదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఎంతో శ్రమకు ఓర్చి పూర్తిస్థాయి చర్చల తర్వాత సెంట్రల్ వాటర్ కమిషన్ సూచనలతో మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత అనతి కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టారని చెప్పారు. గోదావరి నది వెంట మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని వివరించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ హరీశ్‌ను సాక్షిగా మాత్రమే పిలిచిందని, సాక్షిగా పిలిచి అవినీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి ఇంజినీరింగ్ లోపాలు లేవని కేవలం రాజకీయ దురుద్దేశంతో కమిషన్ వేశారని ఆరోపించారు. అనంతరం కేసీఆర్ తరఫున మరో సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు మొదలు పెట్టారు.

# ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది.

రక్షణ, వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. విద్య, వ్యవసాయం, వాణిజ్యం, సైబర్ సెక్యూరిటీ, సర్వీస్ సెక్టార్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆవిష్కరణల రంగంలో అవగాహన ఒప్పందం కుదిరింది. ఇజ్రాయెల్‌లో యూపీఐ వాడకంపైనా భారత్ ఒప్పందం కుదుర్చుకుంది.ఇజ్రాయెల్‌లో ప్రధాని మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. హోలోకాస్ట్ మెమోరియల్ యాద్ వషెమ్‌ను ప్రధాని సందర్శించారు. హోలో కాస్ట్ మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించారు. 2017లోనూ యాద్ వషెమ్‌ను మోదీ సందర్శించారు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో (19411945) హోలోకాస్ట్‌లో 60 లక్షల మంది యూదులను హిట్లర్ పొట్టనపెట్టుకున్న సంగతి తెలిసిందే. యూదులను సామూహికంగా హత్య చేయడాన్ని 'హోలోకాస్ట్' అని పిలుస్తారు. హీబ్రూ భాషలో దీనిని 'షోవా' అంటారు.. దీని అర్థం 'పెద్ద విపత్తు' టెల్ అవీవ్‌లోని బెన్ గురియన్ విమానాశ్రయంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భార్యతో కలిసి మోదీకి స్వయంగా స్వాగతం పలికారు. 'ప్రియమైన మిత్రునికి స్వాగతం' అంటూ మోదీని ఆయన ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. భారత ప్రధానికి స్వాగతం పలకడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఆయనతో తనకు వ్యక్తిగతంగా కూడా అతి సన్నిహిత బంధముందని అనంతరం ఎక్స్ పోస్టులో నెతన్యాహు గుర్తు చేసుకున్నారు. కాగా, ప్రధాని మోదీకి ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం 'స్పీకర్ ఆఫ్ ద కెనెసెట్ మెడల్' దక్కింది. ఆ దేశ పార్లమెంటు 'కెనెసెట్' అందజేసే ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న తొలి భారత ప్రధాని ఆయనే. కెనెసెట్ స్పీకర్ అమీర్ ఒహానా మోదీకి ఆ మెడల్‌ను ప్రదానం చేశారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆయనకు ఈ పురస్కారం అందజేసినట్టు పేర్కొన్నారు.2018లో పాలస్తీనా కూడా మోదీకి తమ అత్యున్నత పౌర పురస్కారం 'గ్రాండ్‌కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తైన్' అందజేసింది. ఆ రెండు శత్రు దేశాల నుంచీ అత్యున్నత పురస్కారాలు అందుకుతున్న అరుదైన నాయకునిగా మోదీ నిలిచారు. ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించిన తొలి భారత ప్రధాని కూడా ఆయనే. ఇజ్రాయెల్ స్వాతంత్ర్యం తర్వాత ఒకే రోజులో జరిగిన అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన హమాస్ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. హమాస్ 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ భూభాగం, సముద్రం, గగనతలం నుంచి సమన్వయ దాడి జరిపింది. ఈ దాడిలో సుమారు 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు.తాజా ఇజ్రాయెల్ పర్యటనలో మోదీ హమాస్ దాడి గురించి ఇజ్రాయెల్ పార్లమెంట్ (క్నెసెట్)లో ప్రసంగించారు. అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి అమానుషమైనది. 1.4 బిలియన్ భారతీయుల తరఫున నేను సంతాపం తెలియజేస్తున్నాను. ఇజ్రాయెల్ బాధను భారత్ అనుభవిస్తోంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటంలో మేము మీతో ఉన్నాం అని హామీ ఇచ్చారు.ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ..'భారతదేశానికి కూడా ఇలాంటి గాయాలు ఉన్నాయి. ఉగ్రవాదం ఎంతటి విషాదాన్ని మిగులుస్తుందో మాకు తెలుసన్నారు. ఈ ప్రసంగం ద్వారా మోదీ, ఉగ్రవాదం ఒక దేశానికే పరిమితం కాకుండా ప్రపంచానికి ముప్పుగా అభివర్ణించారు. ఉగ్రవాదం ఎక్కడైనా జరిగితే, అది మానవత్వంపై దాడి చేసినట్లేనని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ సమూలంగా అంతం చేయడమే భారత్ లక్ష్యం. ఈ విషయంలో భారత్, ఇజ్రాయెల్‌ది ఒకే వైఖరి. ఎవరేమన్నా, ఎన్ని చెప్పినా ఉగ్రవాదం ఏవిధంగానూ సమర్థనీయం కాదు. ఈ విషయంలో మరో మాటకు తావు లేదు. ఇజ్రాయెలీలపై హమాస్ పాల్పడ్డ ఆటవిక దాడి తాలూకు బాధను భారతీయులందరమూ అనుభవించాం.

# దేశ యువత, ప్రజలకు దేశ యువత, ప్రజలకు రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి

ముందుగా లంగర్ హౌస్‌లోని గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి అనంతరం అత్తాపూర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం బండ్లగూడ జాగిర్ పరిధిలోని మధు పార్కు రిడ్జ్ అపార్ట్‌మెంట్లో నివాస్థితులతో సమావేశం అయ్యారు.అనంతరం హైదర్ షా కోట్ కాలనీలో స్థానికులతో సమావేశమై మాట్లాడారు. మూసీ ప్రాజెక్టు పేరుతో ఇళ్లను కూల్చివేయాలని యత్నిస్తే బీజేపీ ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకుంటుందని హెచ్చరించారు. బ్యాంకు రుణాలతో కట్టుకున్న ఇళ్లను కూల్చడం అన్యాయమని, గాంధీ విగ్రహం లేదా ఇతర నిర్మాణాల పేరుతో ప్రజల జీవితాలను నాశనం చేయవద్దని అన్నారు. మూసీ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తుందని. మూసినది శుద్ధి కోసం ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సివరేజ్ ప్లాంట్లు నిర్మించడం ద్వారా నిజమైన అభివృద్ధి సాధ్యమని, కానీ వాటిని పక్కన పెట్టి ప్రజల ఇళ్లపై గడ్డపార వేయడం సరైంది కాదన్నారు.మూసీ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తీవ్రస్థాయిలో రామచందర్ రావు ధ్వజమెత్తారు. సరైన ణూ= లేకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి లేదని స్పష్టం చేశారు. ఏ ఇంటిపై గడ్డపార పడిన బీజేపీ అడ్డుకుంటుందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అవసరమైతే కేంద్ర స్థాయిలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నిరుడు శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.తమ జీవితాలను నాశనం చేయవద్దని మూసీ పరివాహక బాధితులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాంగ్రెస్ సర్కారు అడ్డగోలుగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. రూపాయి రూపాయి పోగు చేసుకుని ఇళ్లను కట్టుకుంటే కూల్చివేయడానికి కుట్ర పందుతుందని ఆరోపించారు. గతంలో తాము నిర్మాణ సమయంలో అన్ని పర్మిషన్లు తీసుకొని కట్టుకున్నామని, ఇప్పుడు ఎలా కూల్చేస్తారని ప్రశ్నించారు.లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇటీవల కోటద్వార్ 'వీరు పిరికిపందలు.. ఏమీ చేయలేరు' అని మాట్లాడిన మాటలు సెగలు పుట్టిస్తున్నాయి.ఈ క్రమంలోనే ఆయన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. 'పిరికిపంద' అనే పదం నిజానికి కాంగ్రెస్ పార్టీకే సరిగ్గా సరిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో పూర్తిగా విఫలమైందని, దేశంలో మతతత్వాన్ని, ద్వేషాన్ని ప్రోత్సహించిందని ఆయన ఆరోపించారు. ఇతరులను విమర్శించే ముందు, గత కొన్నేళ్లుగా తమ పార్టీ పనితీరు ఎలా ఉందో కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. అధికారం ఉన్నప్పుడు దేశ భద్రతను కాపాడలేకపోయిన కాంగ్రెస్, ఇప్పుడు ఇతరుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని రామచందర్ రావు కామెంట్ చేశారు.

# సిరికొండ-కమ్మర్ పల్లి అటవీ సరిహద్దుల్లో పులి కదలికలు గ్రామాలకు హెచ్చరిక




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26. : నిజామాబాద్ రూరల్ సిరికొండ-కమ్మార్ పల్లి అటవీ రేంజ్ పరిధిలో పులి సంచారం గుర్తించిన నేపథ్యంలో జిల్లా అటవీ అధికారి వికాస్ మీన, ఆర్మూర్ ఎఫ్.డివో బి.భవానిశంకర్, ఎఫ్ఆర్వో నర్సింగ్ రావు క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించారు. గతంలో జూలై 2025 పులి కనిపించిన ప్రాంతాలను పరిశీలించి సిబ్బందికి జాగ్రత్తలు సూచించారు. అడవికి ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల మధ్య మాత్రమే గుంపులుగా వెళ్లాలని, పశువులను, అడవికి దూరంగా మేపాలని, రాత్రి ఇంటి వద్దనే కట్టివేయాలని గ్రామస్తులకు సూచించారు. పులి ఆనవాళ్లు గమనించిన వెంటనే అటవీ అధికారులకుసమాచారం ఇవ్వాలని కోరారు.

# సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడికి సన్మానం చేసిన పాఠశాల బృందం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26. : సిరికొండ మండలంలోని న్యవనందిలో గల ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర సముదాయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ధర్పల్లి, సిరికొండ మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నా ఈ కార్యక్రమంలో ఏప్రిల్ మాసంలో పదవి విరమణ చేయబోతున్న గడ్కోల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దువ్వూరి లక్ష్మారెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సముదాయ ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతి మట్లాడుతూ లక్ష్మారెడ్డి సేవలను కొనియడడం జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగ ఆయా పాఠశాలల్లో సేవలను అలాగే విరమణ తర్వాత సామాజిక కార్యక్రమాల్లో పాల్గోన్నాలని అన్నారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.బాలయ్య మాట్లాడుతూ లక్ష్మారెడ్డి సిరికొండ మండలంలోని 33 సంవత్సరలు సేవలందించారని అలాగే అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దాన్నారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేశారని అలాగే భవిష్యత్తులోకూడ విద్యార్థులకు యువతకు చైతన్యపరిచే విధంగా కార్యక్రమలు చేయాలని కోరడం జరిగింది. అలాగే సీనియర్ ఉపాధ్యాయులు రాజేశ్వర్, దయాలుసింగ్, మధుసూదన్, కపిల్ కుమార్, తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మాలకొండ రెడ్డి రెండు మండలలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ఈయనకి పెద్ద ఎత్తున సన్మానించారు.

## నేడు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక వేలం




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి26. : ధర్పల్లి మండలం కొట్టల్ పల్లి, వోన్నాజిపేట్ గ్రామాల్లో ఇటీవల అక్రమంగా డంప్ చేసిన 200 ట్రాక్టర్ల ఇసుకను నేడు అనగా శుక్రవారం రోజున మండల తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వేలం వెయనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం 11గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గోనాలని సూచించారు.

# 9 నెలల గర్భిణీని హత్య చేసిన భర్త



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ఇందల్ వాయి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ఇందల్ వాయి మండలం గన్నారం గ్రామంలో 9 నెలలు నిండు గర్భిణీని కట్టుకున్న భర్తే గొంతు నులిమి హత్య చేశాడు. డిచ్ పల్లి సీఐ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం గన్నారం గ్రామానికి చెందిన నాగేష్ పది సంవత్సరాల క్రితం సుమలత(31)ను పెండ్లి చేసుకున్నాడు. వారికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. అనుమానంతో తరచూ నాగేష్ భార్యతో గొడవ పడేవాడు. ఈ నెల 22న అర్ధరాత్రి భార్యను హత్య చేశాడు అని తెలిపారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తూ, సురక్షితమైన ప్రయాణం సాగించాలి : ఎస్సై కారేపల్లి



ఖమ్మం, కారేపల్లి, నేటి శుభోదయ ::: రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని కారేపల్లి ఎస్సై గోపి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కారేపల్లిలో ఆటో డ్రైవర్లకు,వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగం, మద్యం మత్తు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

## రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులు ఆయురారోగ్యాలతో ఉండాలి కేఎల్ఆర్

**ఈద్గా దగ్గర ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**ముస్లిం సోదరులతో కలిసి కేఎల్ఆర్ పరిశీలన**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): రంజాన్ నమాజ్ కు ముస్లిం సోదరులకు ఇబ్బందులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. పహాడీషరీఫ్ దర్గా దగ్గర ఉన్న ఈద్గాను పరిశీలించారు. వెంటనే శుభ్రం చేయాలని నమాజ్ కు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ఈద్గాను మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులను కేఎల్ఆర్ కోరారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ మాసంలో ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు దేవుడి దయతో ఆయురారోగ్యాలు ఇవ్వాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం పహాడీషరీఫ్ ముస్లింలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మార్చి 1 నుంచి పాలేరు స్థాయి పరుగుల పండగ

**కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం**

# ఏదులాపురంలో క్రికెట్ కిక్

ఖమ్మం, కరుణగిరి, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గ క్రికెట్ ప్రేమికులకు పండుగలాంటి వార్త. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 1వ తేదీ నుంచి ఏదులాపురం కరుణగిరిలోని కేంద్రీయ విద్యాలయం రోడ్డు మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఎనిమిది ఓవర్ల పోరు**

ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా 8 ఓవర్ల ఫార్మాట్లో సాగనున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జట్లు పాల్గొని తమ సత్తా చాటాలని నిర్వాహక కమిటీ ఆహ్వానం పలుకుతోంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ విజేతకు రూ. 25,000, ద్వితీయ విజేతకు రూ. 15,000, తృతీయ విజేతకు రూ. 10,000 నగదు బహుమతులు అందజేయనున్నారు.

**క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి**

ఈ పోటీలలో పాల్గొనే జట్లు రూ. 799 ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే జట్లు మైదానానికి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం పి. సంపత్ (9912189317), జి. శ్రీకాంత్ (9908858329), నాయుడు (9490025982), పవెల్ (9100545354) నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏదులాపురం ప్రాంత క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరచాలని కరుణగిరి యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# సత్య సాయి బాబా డ్రీమ్ ప్రాజెక్టైన వాటర్ ప్రాజెక్టును యధావిధిగా కొనసాగించండి

**జిల్లా పరిషత్ నుంచి తొలగించి సత్యసాయి ప్రాజెక్ట్ లోనే కొనసాగించండి**

**ఆ ప్రాజెక్టు కింద పని చేసే 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**సత్యసాయి గ్రామీణ త్రాగునీటి పథకంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**






పుట్టపర్తి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా త్రాగునీరు కల్పించాలని త్రాగునీటి కొరత తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఆనాడు సత్యసాయి సప్లై వాటర్ ప్రాజెక్టును బాబా తీసుకొచ్చారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. విజయవాడ అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సత్యసాయి త్రాగునీటి పథకం లో ఎదురవుతున్న ఇబ్బందులను కార్మికుల సమస్యలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రజలకు కలియుగ ప్రత్యక్ష దైవమన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతంలో నీటి దాహార్తిని తీర్చడానికి సత్యసాయి వాటర్ ప్రాజెక్టును ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీర్చడానికి 1997లో ఆనాడు ప్రారంభించారన్నారు. ఈ ప్రాజెక్టు కింద 273 వ్యక్తిగత ప్రాజెక్టులు 19 ఇతర స్కీములు మరో 5 మిగతా స్కీమ్ లు కొనసాగుతున్నాయి ఇందులో 1341 గ్రామాలకు 16.41 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందిస్తోందన్నారు. అయితే ఈ సత్యసాయి ప్రాజెక్టును ఈ మధ్య జిల్లా పరిషత్ బోర్డు కు అప్పగించడం జరిగిందన్నారు. దీనివల్ల ప్రజలకు సక్రమంగా నీటి సరఫరా జరిగే అవకాశం తక్కువగా ఉందని ప్రజల్లో ఆందోళన కలుగుతుందన్నారు. జిల్లా పరిషత్ కింద ఈ ప్రాజెక్టు ఉంటే నిర్వహించడం కూడా ఎంతో కష్టమన్నారు. మరి ముఖ్యంగా ఈ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు అనేది భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ప్రభుత్వం తక్షణం సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టును జిల్లా పరిషత్ నుంచి తొలగించి తిరిగి సత్యసాయి త్రాగునీటి పథకంగా కొనసాగించేలా చేసి అందులో పని చేస్తున్న 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు.

# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను

**బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు**

**రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో



బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు. దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. ఈ భూముల వెనుక ఉన్న చరిత్రను బీజేపీ నాయకులు మీడియాకు పూసగుచ్చినట్లు వివరించారు. 1954వ సంవత్సరంలో భూదాన ఉద్యమ స్ఫూర్తితో కల్వల రాజేశ్వరరావు అనే దాత పేదల నివాసాల కోసం సుమారు 62 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారని గుర్తుచేశారు. సర్వే నెంబర్లు 147, 148, 149 తదితర నెంబర్లలో ఉన్న ఈ భూములను అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం నుంచి మొదలుకొని, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు ఏ ఒక్కరూ పేదలకు పంచాలనే కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. దాతల ఆశయాలకు గండికొడుతూ, ఇప్పుడు ఆ భూములను ఆక్రమించి, పేదలను గెంటివేసి, బడా బాబుల విలాసాల కోసం ఖమ్మంలో 'జూబ్లీహిల్స్' తరహా కాలనీలను నిర్మించాలని మంత్రులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పన్నెండు నెలల కాలానికి సుమారు రూ. 2,30,000 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ. 1,40,000 కోట్లు మాత్రమే ఖజానాకు చేరిందని లెక్కలతో సహా వివరించారు. సుమారు 90 వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటులో ఉన్న ప్రభుత్వం, ఆ ఖాళీని భర్తీ చేసుకునేందుకు దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను సైతం అమ్ముకునే నీచమైన స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. పక్కా ఇళ్లు కట్టుకుని కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదిలేసి, పేదవాడి పూరిగుడిసెపై ప్రతాపం చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలు మైనార్టీలను, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ముస్లింలు, పేదల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే నాయకులు, నేడు అదే ముస్లిం, మైనార్టీ పేదలకు చెందిన ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత వారిని వీధిన పడేయడం దారుణమన్నారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. చివరగా, ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు బీజేపీ నేతలు సవాల్ విసిరారు. దమ్ముంటే, ఏ పాపం ఎరుగని పేదల ఇళ్లు కూల్చడం ఆపి, 1954 నాటి 'పహాణీ' (భూ రికార్డులు) ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ 62 ఎకరాల భూములు ఎవరివి? ఎవరి కోసం ఇచ్చారో రికార్డులు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. తక్షణమే ఈ కూల్చివేతలు ఆపి, నిరాశ్రయులైన పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం చేపడతామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్ఆర్ నివాసానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క


**కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి ఆహ్వానం**

**కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దంపతులతో మాటామంతి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమాదిత్య ... కె ఎల్ ఆర్ నివాసానికి వచ్చారు. ఈనెల 5న కుమారుడు సూర్య విక్రమాదిత్య పెళ్లికి రావాలని కిచ్చెన్నగారి దంపతులను ఆహ్వానించారు. నార్సింగి నివాసంలో భట్టి తో కాసేపు లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు. నిధులు, విద్యుత్ సమస్యలు లేకుండా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు సహకరించాలని కేఎల్ఆర్ ... డిప్యూటీ సీఎం భట్టి ని కోరారు.

## ప్రాథమిక పాఠశాలలో సందర్శించిన జంగిలోడి తండ సర్పంచ్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: సిరికొండ మండలం జంగిల్ వోడి తండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రామచంద్రపల్లి తండ ప్రాథమిక పాఠశాలను గురువారం జంగిలోడి తండా సర్పంచ్ గంగాధర్ సందర్శించినారు. పిల్లలకు అందుతున్న విద్య గురించి ఉపాధ్యాయురలు శ్రీ విద్యకు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉపాధ్యాయురలు మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందని అని తెలిపారు. సర్పంచ్ గంగాధర్ సానుకూలంగా స్పందించి ఇక్కడున్న నీటి సమస్యను తొందరలోనే చేయిస్తాను. అని హామీ ఇవ్వడం జరిగింది. భూక్య గంగాధర్ తండ వీడిసి చైర్మన్ మాలవత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ ఉద్యమ ఆత్మను రక్షించడం ప్రభుత్వ బాధ్యత

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని నూతన కలెక్టర్ కార్యాలయం వెనుక భాగంలో ఉన్న భూదాన్ భూములపై ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక



వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ప్రత్యక్షంగా స్థలాన్ని పరిశీలించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భూదాన్ భూములపై ఇళ్లు పడగొట్టిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు తెలియ జేయాలని డిమాండ్ చేశారు. నిరాశ్రయులకు తక్షణ వసతి తాగునీరు ఆహార సదుపాయాలు కల్పించాలని మండుటెండల్లో



నిరాశ్రయులైన వారిని తక్షణం ఆదుకోవాలని, భూదాన్ ఉద్యమం కేవలం చారిత్రక అధ్యాయం కాదని, అది సామాజిక సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. 1951లో తెలంగాణలో ప్రారంభమైన ఈ మహత్తర ఉద్యమాన్ని ఆధ్యాత్మిక నాయకుడు వినోబా భావే దేశవ్యాప్తంగా పర్యటించి లక్షలాది ఎకరాల భూమిని భూమిలేని పేదలకు అందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. ఈ ఉద్యమానికి హైదరాబాద్ కేంద్రంగా పాలించిన చివరి 7 వ రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 14,000 వేల ఎకరాల భూమిని (సర్ఫ్-ఏ-ఖాస్ ) తన వ్యక్తిగత ఆస్తి నుండి దానం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే వెదిరే రామచంద్ర రెడ్డి 100 ఎకరాలు, మిగతా భూస్వాముల నుండి 800 ఎకరాలు వసూలు చేసి, నాడే భూమి లేని నిరుపేదలకు, భూములు ఇచ్చి భూదాన్ పోచంపల్లి గ్రామాన్ని సృష్టించడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల ఎకరాల భూదాన్, గ్రామ దాన్ 1965 చట్టంలోని భూములు రికార్డుల్లో ఉన్నప్పటికీ, వాటిలో గణనీయమైన భాగం అన్యాక్రాంతం అయినట్లు పలు వర్గాలు పేర్కొంటున్నాయని సాదిక్ అలీ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి, జిల్లాల వారీగా భూదాన్ భూముల వివరాలు, కేటాయింపులు, లబ్ధిదారుల జాబితాలను ప్రజల ముందుంచాలని ఆయన కోరారు. భూదాన్ భూముల రక్షణలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. భూదాన్ యజ్ఞ బోర్డును బలోపేతం చేసి హైడ్రా లాగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించి భూములపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆయన సూచించారు. అక్రమ ఆక్రమణలను గుర్తించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వేగవంతమైన న్యాయ ప్రక్రియ ద్వారా భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. "భూదాన్ భూములు పేదల హక్కులకు ప్రతీక ఈ భూములను



కాపాడటం ప్రభుత్వం యొక్క రాజ్యాంగబద్ధ బాధ్యత. అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని అసలు లబ్ధిదారులకు అందించడమే "భూదాన్ ఉద్యమానికి నిజమైన గౌరవం" అని సాదిక్ అలీ స్పష్టం చేశారు. భూమి సామాన్యుడి జీవనాధారం. దానిని కాపాడడం సమాజం మరియు ప్రభుత్వ సమిష్టి బాధ్యత. "భూదాన్ ఉద్యమ ఆత్మ"ను నిలబెట్టే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ప్రభుత్వాన్ని కోరారు.

# కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయండి

## స్వర్ణాంధ్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అదే స్థాయిలో రాణిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలు గుర్తించాలని ప్రభుత్వానికి వినతి

## కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు చెల్లించేలా ఏజెన్సీలకు ఆదేశాలు ఇవ్వండి

పుట్టపర్తి, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో కొన్ని ఏళ్లుగా వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టుఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అప్పటి ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వపాలకులు వీరికి తీవ్ర అన్యాయం చేసి పూర్తిమోసం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను కూటమి ప్రభుత్వంలో క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కలసి కోరారు. విజయవాడలోని అమరావతిలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా కలసి కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న



సమస్యలపై వారికి తన లేఖ ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 50వేలమంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగుల కు సమాన స్థాయిలో విధులు నిర్వర్తిస్తూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వం అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయడంలో వీరి పాత్ర ఎనలేనిదన్నారు . ఒకవైపు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని పోషించుకుంటూ మానసిక ఒత్తిళ్లకు ఆర్థిక ఇబ్బందులతో ప్రభుత్వ విధుల్లో నెట్టుకొస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి అర్హులైన వారందరినీ క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సమాన స్థాయి సమాన వేతనం తో పాటు మెడికల్ రియంబర్స్మెంట్ , ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వమిచ్చే బెనిఫిట్స్ ఈ ఉద్యోగులు పూర్తిగా కోల్పోయారని తెలిపారు. అప్పటి వైసిపి ప్రభుత్వ పెద్దలు ఈ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని అప్పటి ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని తీవ్ర అన్యాయం చేసి పూర్తిగా మోసం చేశారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయారు. అలాంటి కాంట్రాక్టు ఉద్యోగులను కూటమి ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి తక్షణం అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమ వర్గీకరణ చేపట్టి ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్న వారి ఆశలను ఈ ప్రభుత్వం నెరవేరిస్తే ఈ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జీవితాంతం ఆ కుటుంబాలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. అదే విధంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ద్వారా ప్రభుత్వ రంగాల్లో నియామకం పొంది రూ.10 వేలు లోపు వేతనం తీసుకుంటున్న ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అలాకాకుండా 20వేల లోపు వేతనం తీసుకుంటున్న ప్రభుత్వ కాంట్రాక్టు, ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు పొందే వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం ద్వారా ప్రవేట్ ఏజెన్సీలకు చెల్లిస్తున్న వేతనాలు వారికి ప్రతినెల సక్రమంగా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ప్రత్యేకంగా తన లేఖ ద్వారా వారిని కోరారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని కలిసిన పాశం నరసింహారావు

## రాష్ట్ర మత్స్యకారుల సెక్రెటరీ పాశం నరసింహారావు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): రాష్ట్ర మత్స్యకారుల సెక్రెటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసినట్టుగా తెలియజేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ప్రతి గల్లీలలో ఎగిరే విధంగా పనిచేయాలని అతి త్వరలోనే జెడ్పిటిసి ఎంపీటీసీ జిహెచ్ఎంసి ఎన్నికలు ఉన్న సందర్భంగా.. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని అలాగే మత్స్యకారుల సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేస్తున్నందుకు మత్స్యకారుల రాష్ట్ర సెక్రెటరీ పాశం నరసింహారావుని అభినందించారు ఇలాగే రాబోయే ఎన్నికలలో ముందుకు దూసుకెళ్లాలని కోరారు పాశం నరసింహారావు మాట్లాడుతూ.. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లాలలో మత్స్యకారుల కు ఉన్న సమస్యలు తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు

# బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా కడియాల వేణుగోపాల్

## – డాక్టర్ మెతుకు ఆనంద్





నేటి శుభోదయ వికారాబాద్ 26ఫిబ్రవరి : వికారాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పట్టణ బీఆర్ఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై సమిష్టిగా స్పందించడం, అలాగే కౌన్సిల్ సమావేశాల్లో పార్టీ తరఫున సమర్థవంతమైన ప్రాతినిధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై చర్చ జరిగింది. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వికారాబాద్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా కడియాల వేణుగోపాల్‌ను ఏకగ్రీవంగా నియమించారు. ఈ బాధ్యతలతో మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో పార్టీ విధానాలు, నిర్ణయాలను సమన్వయం చేస్తూ ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, పార్టీకి కడియాల వేణుగోపాల్ అనుభవం ఉపయోగపడుతుందని, మున్సిపాలిటీలో అభివృద్ధి అంశాలపై పార్టీ తరఫున సమర్థంగా పోరాడాలని ఆకాంక్షించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు కూడా ఆయనకు అభినందనలు తెలియజేసి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులను వేగవంతం చేయాలి

## నిర్లక్ష్యానికి తావు ఉండదు : మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, అక్షిత మీడియా ::: అర్బన్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఫండ్, ఎం జిఎఫ్ నిధులతో కొనసాగుతున్న పనులపై గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో యుఐడిఎఫ్, ఎం జిఎఫ్ నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై నగర మేయర్ పునుకులు నీరజ సమగ్ర సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మేయర్ ఛాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో ఈఈలు, డీఈలు, ఏఈలు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. నగరంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ పనుల పురోగతిని మేయర్ విడమరచి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని, పనులలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. అభివృద్ధి పనులు సమయానికి పూర్తయితేనే ప్రజలకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి నగరాభివృద్ధికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈ ఈ కృష్ణలాల్, డిఇలు ఏలు హాజరయ్యారు.

# పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణ' కానుక

## యామిని కుటుంబానికి లబ్ధి

## చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్, సర్పంచ్



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

### భరోసా కల్పిస్తున్నాం

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల మరమ్మతుల కోసం ఎమ్మెల్యే ను కలిసిన ముస్లిం సోదరులు



ఏన్కూర్, నేటి శుభోదయ,(ఎమ్మెస్ గోపాలరావు):: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మసీదుల తాత్కాలిక మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఏన్కూరు మండలం ముస్లిం కమిటీ సభ్యులు గురువారం కొత్తగూడెం స్వగృహంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలో 9 మసీదుల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు మరమ్మత్తు, తోపాటు రంగులు వేయుటకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక్కో మసీదుకు 50 వేలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మైనార్టీ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఏఎంసీ చైర్మన్ లచ్చి రామ్ నాయక్, ముస్లిం మండల కమిటీ సభ్యులు నన్నే ఖాన్, గౌర్ ఖాన్, పటాన్ మజీద్ ఖాన్, షకీల్, శంషుద్దీన్, వహాబ్, సొందు, మైబల్లి,పాషా, అఫ్జల్, మౌలాలి, సైదా, షరీఫ్ తదితరులు ఉన్నారు.

# ఏసు మార్గం అనుసరణీయం

## మానవత విశ్వాస సమాజము : వ్యవస్థాపకులు మోజేష్ చౌదరి

## ఆటోనగర్ లో ఘనంగా నూతన మందిర ప్రతిష్టాపన



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ఏసు మార్గం అనుసరణీయమని మానవతావిశ్వాస సమాజము వ్యవస్థాపకులు గుల్లపల్లి మోజేష్ చౌదరి అన్నారు. గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, 30 వ డివిజన్లోని ఆటోనగర్ కాలనీలో జీసస్ క్రైస్ట్ నూతన మందిర ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. తొలుత దైవ సందేశకులు, విశ్వాసుల నడుమ ఆలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ యూట్యూబ్, సోషల్ మీడియాలతో అసత్య ప్రచారాలను చేస్తూ, ఓ పక్క క్రిస్టియానిటీ, మరో పక్క దైవజనులపై అనేక ఆరోపణలు చేస్తుండటం బాధాకరమన్నారు. ఏసు మార్గం ఎంతో అత్యున్నత కలిగి



ఉన్నదని, ఈ మార్గంలో ఉండి తప్పుడు వ్యవహారాలకు పాల్పడితే కచ్చితంగా దేవుని ముందు శిక్షింప బడతారన్నారు. అంతేకానీ అసత్య ప్రచారాలు, రాజకీయ వ్యాఖ్యలతోను ఖ్యాతిని తగ్గించలేరు అన్నారు. ఆ దేవుడు చూపిన విధంగానే శాంతి ,సేవా, భావాన్ని తప్పకుండా పెంపొందిస్తామన్నారు. దేవుడు మీద మనం ఉంచుకునే విశ్వాసమే ఉన్నతంగా జీవించేలా చేస్తుందని ఉద్ఘాటించారు. నూతనంగా చర్చ్ నిర్మాణం చేసిన పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబును అభినందించారు. ఈ ఆలయం విశ్వాసులతో జ్ఞానాన్ని బోధించే కేంద్రంగా కీర్తించబడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దైవ సందేశకులు ఎం బిషప్ జాకబ్ ,శ్రీ ఏర్పుల ప్రభాకర్ రావు , కె సాల్మన్ రాజు ,ఎనోష్ కుమార్ , సిరిగిరి యోహాను , ఎం రవి కుమార్, ఈ . భాస్కర్, బీవీ రత్నం, పాల్ సంజీవరావు , ఎలీషా శ్రీనివాస్, బి . పాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కౌన్సిలర్లు దండి రంగారావు , దండి శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసి ఒక్క కేసును కూడా ట్రీట్మెంట్ ఇవ్వకుండా మిస్ చేయవద్దు

## అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ బి. చందు నాయక్




ఖమ్మం, నేటి శుభోదయ ::: మంత్లీ లెప్రసి రివ్యూ మీటింగ్ లో భాగంగా గురువారం ప్రేరణ సమావేశ మందిరంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లెప్రసీ విభాగంలో నోడల్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న సిబ్బంది, డి.పి.ఎం.ఓ. లు, ఏ.పి.ఎం.ఓ.లకు లెప్రసి పారా మెడికల్ ఆఫీసర్ బి. భోజ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్లీ రివ్యూ మీటింగ్ కు అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. ( లెప్రసి అండ్ ఎయిడ్స్ ) డాక్టర్ బి. చందు నాయక్ పాల్గొని మాట్లాడారు. జనవరి 30 నుండి ఫిబ్రవరీ 13 వరకు నిర్వహించిన స్పర్శ్ లెప్రసీ అవగాహన క్యాంపేయిన్ లో అనుమానిత లెప్రసి కేసులను సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సమక్షంలో కేసును పాజిటివ్ గా ధ్రువీకరించి ట్రీట్మెంట్ మొదలు పెట్టాలని, లెప్రసిలో ముందస్తుగా గుర్తించడం ద్వారా పేషంట్ కు ఎలాంటి నష్టం ఉండదని, వెంటనే ట్రీట్మెంట్ ఇవ్వడం వల్ల పూర్తిగా నయం




అయ్యే అవకాశం వందశాతం ఉంటుందని, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు ప్రతి నెల ఆశ డే మీటింగులకు హాజరై లెప్రసి వ్యాధి పట్ల అవగహన కల్పించాలని, రెగ్యులర్ గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి లెప్రసి వ్యాధి పట్ల హెల్త్ ఎడుకేషన్ చేయాలని, ఒక కేసును గుర్తించాక 6 నెలల ట్రీట్మెంట్ ఇచ్చిన తర్వాత పూర్తిగా తగ్గిన విషయం పరీక్షించి పి.బి. కేస్ అయితే 2 సంవత్సరాల విరామం, ఎం.బి. కేసు అయితే 5 సంవత్సరాల విరామం లోపు మళ్లీ పరీక్షంచాలని, కొత్త కేసు నమోదైనప్పుడు ఆ కేసు ఇంటి చుట్టుపక్కల కనీసం 300 గృహముల వరకు కొత్త కేసుల కోసం ఫోకల్ సర్వే చేయాలనీ, లెప్రసి అక్టివిటీస్ ప్రతిరోజూ నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతిరోజూ లెప్రసీ అవగాహన కల్పించాలని అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ బి. చందు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఎం.ఓ. అఫ్జల్ మియా, జి. భద్రు, ఫిజియోతెరెపిస్ట్, కే. వెంకట్, దూప్ సింగ్, లెప్రసీ నోడల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధితులకు ఎంపీ రవిచంద్ర భోజనాలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర శివారు వెలుగు మట్లలోని భూదాన్ బోర్డ్ భూమిలో ప్రభుత్వం తొలగించిన గుడిసెలు, నిరాశ్రా యులైన బాధితుల పరామర్శ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఖమ్మం పర్యటనకు విచ్చేశారు. యువనేత కేటీఆర్ కు తమ గోడు వెళ్లబోసుకునేందుకు తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు వెలుగుమట్ల లో నిరాశ్రయులైన బాధితులు తమ గుడిసెల వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కేటీఆర్ పర్యటన లో స్వల్ప ఆలస్యం అవ్వడంతో బాధితులంతా ఆకలి, దప్పికతో అలమటిస్తున్నారు. పరిస్థితిని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అప్పటికప్పుడు సుమారు 600 మంది బాధితులకు భోజనాలు, మంచినీటి సదుపాయం కల్పించారు. సర్వం కోల్పోయి నిరాశ్రయులైన బాధితులు భోజనాలు లేక అలమటిస్తున్న తరుణంలో ఘటనా స్థలిలో భోజనాలు ఏర్పాటు చేసిన ఎంపీ రవిచంద్రకు ఋణపడి ఉంటామని బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కడవరకు కమ్యూనిస్టుగానే చక్రపాణి




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ఎర్రజెండా కోసం పోరాడిన చక్రపాణి ధన్యజీవని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం దారేడులోని స్మారక స్థూపం వద్ద ఏడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి దారేడు గ్రామ సర్పంచ్ గా పని చేసి ఈ ప్రాంతంలో సిపిఐ బలోపేతానికి చేసిన సేవలను కొనియాడారు. యువత ఆయన ను ఆదర్శంగా తీసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు . వచ్చే యంపిటిసి ఎన్నికల్లో సిపిఐ గెలుపు కోసం కార్యకర్తలు క్రుషి చేయాలని పిలుపునిచ్చారు. దారేడు లో సిపిఐ బలంగా ఉండటం మూలాన సిపిఐ సర్పంచ్ గా దారేడు ఏకగ్రీవం కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, జిల్లా సమితి సభ్యులు బత్తినిసీతరాములు గ్రామ సర్పంచ్ బత్తిని వెంకటేశ్వర్లు, గ్రామ సహాయ కార్యదర్శి నూర్‌షా, నాయకులు జిలానీ , మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు ఫిబ్రవరి 27న (శుక్రవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు "నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని నేలకొండపల్లిలోని మధుకాన్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించబడతాయని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పి.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి డివిజన్లకు స్పెషల్ ప్యాకేజీ

### విలీన మున్సిపాలిటీల సమస్యలను డిప్యూటీ సీఎంకు వివరించిన లక్ష్మారెడ్డి

### ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు - భూ సమస్యలను భట్టికి వివరించిన కేఎల్ఆర్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): జిహెచ్ఎంసిలో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క... కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారు. కేఎల్ఆర్ నార్సింగి నివాసానికి వచ్చిన ఉపముఖ్యమంత్రి భట్టికి విలీన పురపాలకల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకంగా వివరించారు. ఇంటి పన్నులు సైతం ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.డ్రైనేజీ, నాలాలు, రోడ్లు, విద్యుత్, వాటర్, భూ సమస్యలను డివిజన్ల వారీగా ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు కిచ్చెన్న. హైదరాబాద్ లో విలీనమైన మహేశ్వరం నియోజకవర్గం మున్సిపల్, కార్పొరేషన్లకు స్పెషల్ ప్యాకేజీ ఇచ్చేలా విక్రమార్క ని లక్ష్మారెడ్డి ఒప్పించారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున స్పెషల్ ఫండ్స్, కోట్ల రూపాయల నిధులు, ఆరు గ్యారెంటీల అమలు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇంటింటికి ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంర్ఫ్ , రూ.500 గ్యాస్ సిలిండర్ సహా అన్నదాతలకు అనేక సంక్షేమ పథకాలు ప్రజాపాలనలో అమలు చేస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.గత బీఆర్ఎస్ పాలనలో ధరణితో సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు (తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి ఆహ్వానం పలికేందుకు కేఎల్ఆర్ నివాసానికి ఉపముఖ్యమంత్రి భట్టిగారు వచ్చారు)

## ఇన్స్టిట్యూట్ అఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైస్ లో స్టార్టపీడియా--26 ప్రారంభం.....

### స్టార్టప్‌ల విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయన్న కామేశ్వరరావు......




శామీర్ పేట, ఫిబ్రవరి 26:(**నేటి శుభోదయ**): హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ)లో 'స్టార్టపీడియా--26' 12వ ఎడిషన్‌కు గురువారం ఈ-సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రెండు రోజుల జాతీయ స్థాయి స్టార్టప్ సమ్మిట్‌కు దేశవ్యాప్తంగా మంచి స్పందన లభించిందని ముఖ్య అతిథి గా విచ్చేసిన టి కామేశ్వర్ రావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొత్తం 180 దరఖాస్తుల్లో 90 బృందాలను ఎంపిక చేసి తుది ప్రదర్శనలకు అవకాశం కల్పించారు.




అదేవిదంగా స్టార్టప్‌ల అభివృద్ధి, విస్తరణ దశలపై సమగ్రంగా వివరించారు. ఆలోచన నుంచి ఆవిష్కరణ దాకా, ఆవిష్కరణ నుంచి మార్కెట్ విస్తరణ దాకా ప్రతి దశలో సరైన వ్యూహం అవసరమని పేర్కొన్నారు. ప్రారంభ దశ స్టార్టప్‌లకు రూ.10 లక్షల నుంచి వృద్ధి దశలో ఉన్న సంస్థలకు రూ.10 కోట్ల వరకు నిధుల సమీకరణ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్పష్టమైన వ్యాపార ప్రణాళిక, ఆర్థిక క్రమశిక్షణ, మార్కెట్ అవగాహన, సాంకేతికత వినియోగం స్టార్టప్ విజయానికి కీలకమని సూచించారు. లెక్కచేసిన రిస్క్ తీసుకోవడం, వినూత్న ఆలోచనలను ధైర్యంగా అమలు చేయడం ద్వారా యువ పారిశ్రామికవేత్తలు జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ వేదికలపై కూడా రాణించగలరని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన నిపుణుల సమావేశాల్లో క్లైమేట్ టెక్నాలజీ, ఫండింగ్ వ్యూహాలు, ఆవిష్కరణలు, క్రియేటర్ ఎకానమీ అంశాలపై చర్చలు జరిగాయి. గురువారం జ్యూరీ పరిశీలనలు, వాలెడిక్టరీ కార్యక్రమాలతో సమ్మిట్ ముగియనుంది. 26ఎస్ ఎమ్ పి టి 2ఐ పి ఇ విద్యార్థులతో సంస్థ ఉపాధ్యాయులు తదితరులు

## క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్, సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన

### ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### 20 నెలల్లో 5.5 కోట్ల సహాయం : ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్
### ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్న ఎంపీ
### రూ 41 లక్షలకు పైగా విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ
### నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నాం



ఏలూరు, నేటి శుభోదయ :::ఏలూరు పార్లమెంటు పరిధిలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గురువారం ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసి, ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఎంపీ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నా మన్నారు. తాను ఎంపీ అయిన తర్వాత ఈ 20 నెలల కాలంలో ఆరోగ్యం బాగాలేదని చెబుతూ వైద్యం చేయించు కోవడానికి ఆర్థిక సహాయం కోరుతూ తన వద్దకు వచ్చిన 600 మందికి పైగా లబ్దిదారులకు 5.5 కోట్ల విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించటం జరిగిందని తెలిపారు. ఈరోజు ఒక్కరోజే 53 మంది లబ్ధిదారులకు 41,40,368 విలువైన సిఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందించటం జరిగిందన్నారు. గ్రామాల్లో శ్మశాన వాటికలకు స్థలాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఏలూరు పార్లమెంట్ పరిధిలో 56 స్మశానవాటికలకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. అలాగే, రోడ్లు, రైళ్లు, ఆర్వోబీలు, కొత్త ప్రాజెక్టులు తేవటం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏఐ ల్యాబులు ఏర్పాటు చేయటం, ఆసుపత్రులకు కొత్త పరికరాలు, అంబులెన్స్ సర్వీసులు ఏర్పాటు చేయటం వంటి పనులు చేస్తున్నామన్నారు. గ్రీవెన్స్ కోసం భారీగా తరలివచ్చిన ప్రజలతో బుధవారం ఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్న




ఎంపీ సమస్యల పరిష్కారానికి భరోసా ఇచ్చారు.

## నేడు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన

నేటి, శుభోదయ ::: వైరా లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ నందు నూతనంగా కాలజ్ఞాన శాసనకర్త శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబ సమేత మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వారి నూతన దేవాలయ శంకుస్థాపన కార్యక్రమం ఉదయం గం11.34 నిమిషాలకు ఉంటుందని స్వామివారి ఆలయ ట్రస్టు నిర్మాణ కమిటీ తెలియజేసింది. చాంద్రమానైన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పాల్గొనమాసం ఏకాదశి శుక్రవారం రోజున దేవాలయ శంకుస్థాపన శ్రీ విశ్వధర్మక్షేత్ర వ్యవస్థాపకులు గాయత్రి ఉపాసకులు బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారి ప్రతిష్టాచార్య చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రంగు పాపాచార్యులు ఆధ్వర్యంలో ఈ దేవాలయ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు యావన్మంది అధిక సంఖ్యలో పాల్గొని కలియుగ అవతార ప్రత్యక్ష దైవం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి అనుగ్రహ పాత్రులై తరించవలసిందిగా కమిటీ తెలియజేసింది. పీటల మీద కూర్చునే కమిటీని సంప్రదించవలసినదిగా తెలిపారు. పూజా కార్యక్రమాలు ఉదయం 7:30 నుండి ప్రారంభం అవుతాయని వారు తెలిపారు. పీటల మీద కూర్చుంటే భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు,9032274266. 9848707421.9866229575 సంప్రదించవలసిందిగా ఆలయ నిర్మాణ కమిటీ ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ



చింతోజు నాగేశ్వరరావుతెలియచేశారు.

### ట్రస్ట్ సభ్యులు ఆలయ నిర్మాణ కమిటీ

అధ్యక్షులు బ్రహ్మశ్రీ రుద్రాక్షలనరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బండారు అనంత చారి, కోశాధికారి తూమాటి వీర బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు తూమాటి శ్రీరాములు, రంగు శ్రీనివాసరావు, సజ్జనపు పర్వతాచారి, సంయుక్త కార్యదర్శులు చింతోజు నాగేశ్వరరావు, రంగు రూపచారి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తూమాటి శ్రీరాములు, ఇందూరు షణ్ముఖ చారి, వనపర్తి నరసింహ చారి, ఉపాధ్యక్షులు రంగు రత్రభూషణాచారి, రామడుగు వెంకటాచారి, దంతోజ్ వెంకటాచారి, చిట్టోజు నాగేశ్వరరావు, దోనోజు కృష్ణ, సంయుక్త కార్యదర్శి లు చిట్రోజు శ్రీనివాసరావు, దోనోజు వెంకటాచారి, జగ్గారపు వెంకటేశ్వర్లు, సజ్జనపు సత్యనారాయణ, కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ రంగు వెంకట నరసింహారావు, మేడేపల్లి నరేంద్ర, ఎలగందుల స్వరూప్ కుమార్, పబ్బోజు రమేష్, నంచర్ల వెంకటాచారి, నరసింహ చారి, ఓంకార చారి, మహిళా ప్రతినిధులు ఇందూరు సర్వ మంగళ దేవి, రంగు శ్రీలత, మండలోజు పద్మ, చింతోజు సీత, రంగు రోజా, మేడేపల్లి నిర్మలను ఎన్నుకున్నారు.


## టెక్నికల్ స్టడీస్ నుంచి టాప్ కెరీర్ వరకు

### ప్రత్యేక సదస్సు-ఇంజనీరింగ్ తర్వాత మార్గాలు
### శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ పోనేకల్

ఖమ్మంరూరల్, నేటి శుభోదయ ::: కేరియర్ ఆఫ్టర్ ఇంజనీరింగ్ " అంశంపై మూడవ, నాల్గవ సంవత్సరం విద్యార్థులకు ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ద్వారా ఇంజనీరింగ్ పూర్తి




చేసిన తరువాత విద్యార్థులు ఎంచుకోవాల్సిన మార్గాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి, కార్పొరేట్ రంగ అవకాశాలు, స్టార్టప్‌లు మరియు ప్రభుత్వ రంగ ఉద్యోగాలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్, ఏసిఈ ఇంజనీరింగ్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కౌస్త్యా ఆగస్త్యా రాజ్ హాజరై ఇంజనీరింగ్ అనేది ఒక డిగ్రీ మాత్రమే కాదు, అది అనేక అవకాశాలకు మార్గం అని, విద్యార్థులు సరైన దిశలో కృషి



చేస్తే దేశ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎదగవచ్చు అని పేర్కొన్నారు. గేట్ , ఈస్ఈ , పిస్ యూ పరీక్షలు, ఉన్నత విద్య కోసం ఐఐటీ లు, నిట్ లు వంటి ప్రముఖ సంస్థల్లో ప్రవేశావకాశాలు, అలాగే సాఫ్ట్‌వేర్, కోర్ ఇంజనీరింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో అవకాశాలపై ఆయన విశ్లేషణాత్మకంగా వివరించారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, టైమ్ మేనేజ్‌మెంట్, లీడర్‌షిప్ లక్షణాలు కూడా అవసరమని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం డిగ్రీతోనే ఆగిపోకుండా, తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం, సమస్య పరిష్కార నైపుణ్యాలు కూడా ఎంతో ముఖ్యమైనవి. మా కళాశాలలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తున్నాము అని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగ



నిర్ణయించుకుని ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శనం, శిక్షణా కార్యక్రమాలు, కెరీర్ కౌన్సెలింగ్ సెషన్లు నిరంతరం ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థుల్లో భవిష్యత్‌పై స్పష్టత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, స్టార్టప్ ఆసక్తి కలిగిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల జరిగిన కార్యక్రమం లో డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు.

## శామీర్‌పేట్ శ్రీ పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



శామీర్ పేట, ఫిబ్రవరి 26:(**నేటి శుభోదయ**): శామీర్‌పేట్ మండలంలోని శ్రీ పెద్దమ్మ ఆలయం వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పెద్దమ్మకాలానికి చెందిన ప్రతినిధులు హాజరై, ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై ఆశీర్వదించాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, భక్తులు పాల్గొన్నారు. 26ఎస్ ఎమ్ పిటి 1 పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే మల్లారెడ్డి కి ఆహ్వాన పత్రిక అందించిన ముదిరాజ్ సంఘం సభ్యులు

## శ్రీ వీరాంజనేయ స్వామి జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం

### పాల్గొన్న డాక్టర్ లోకేష్ యాదవ్



వైరా, నేటి శుభోదయ ::: వైరా మండల పరిధిలోని కేజీ సిరిపురం గ్రామంలోశ్రీ వీరాంజనేయ స్వామి జీవధ్వజ శిఖర ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొని జీవధ్వజ వద్ద గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతం

### - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు

ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు 16 వేల 525 మంది విద్యార్థులు హాజరు

ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ -1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా, 16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడి యేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## పేదల గృహ స్వప్నం నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం....

### అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

### తుర్కపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా ప్రారంభం.....



శామీర్ పేట, ఫిబ్రవరి 26:(**నేటి శుభోదయ):** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కపల్లి 1వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.



మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంచి రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. .తుర్కపల్లి వార్డుకు చెందిన లబ్ధిదారుడు లలిత నరేష్ సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తుంచి రమేష్ మాట్లాడుతూ పేదలకు గృహ వసతి కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా సామాన్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా సహాయం, మహిళలకు ఆర్థిక స్వావలంబన పథకాలు, రైతులకు మద్దతు చర్యలు, పేదలకు గృహాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,కౌన్సిలర్లు గురకాల దీప సాయికృష్ణ, కోదూరి మౌనిక దినేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పప్పుల వేణురెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా ఫైజాన్ అహ్మద్ బాధ్యతలు



మేడ్చెల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 26:(**నేటి శుభోదయ):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ (2021 బ్యాచ్) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఇప్పటివరకు నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఫైజాన్ అహ్మద్ బదిలీపై మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు నియమితులయ్యారు.

## శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి





(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): మహేశ్వరం నియోజకవర్గం జలపల్లి 65 డివిజన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ రంగనాయక స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఢ టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు స్వామివారి సేవలో తరిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామంలోని పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. పాలక మండలి సభ్యులు ఆదిళ్ల సుజాత జంగయ్య, (చైర్మన్)ఆదిళ్ల నరేందర్,పాలపు రాములు,వరికుప్పల శివకృష్ణ,పాత్లావత్ శాంతి లింబియా,ఈ కార్యక్రమంలో అధికారులు ఈఓ - ఎండోమెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జహంగీర్, నవీన్ గౌడ్, నందీఈశ్వర్,లక్ష్మీనారాయణ,రవి నాయక్ ప్రసాద్ నాయక్, సోమిని మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశాల్లో పాల్గొన్న కౌన్సిలర్ గాదె వెంకటేష్.....



శామీర్ పేట, ఫిబ్రవరి 26:(నేటి శుభోదయ): అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ గురువారం రెండు గ్రామాల్లో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లాల్గాడి మలక్పేట్ గ్రామానికి చెందిన దాసరి సత్యనారాయణ నివాసంలో నిర్వహించిన గృహప్రవేశంలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలియాబాద్ గ్రామంలో గుండ స్వామి నిర్మించిన కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పసికూనను కాలితో తన్ని చంపిన దుర్మార్గుడికి రాష్ట్ర ప్రభుత్వం శిక్షించదా

రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(నేటి శుభోదయ):దైవ దర్శనానికి వెళ్లిన బలహీన వర్గాల కుటుంబనీ దూషించడమే కాకుండా కాలితో తరిని పసికూనను హత్య చేసిన దుర్మార్గుడికి రాష్ట్ర ప్రభుత్వం శిక్షించడం చేతకాదా అని తెలంగాణ రాష్ట్ర బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి శామల్ రాజ్ గుఱ్ఱంపల్లీ హెచ్చరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామములో మల్లన్న స్వామి జాతర సందర్భంగా దర్శనం చేసుకుని మొక్కు కుందామని వెళ్లిన ఆ గ్రామ చాకలి (రజక)చంద్రకళ,మౌనిక,భర్త గణేశ్ కుటుంబం మీద కుల వివక్షతో ఆదిపత్య కులం వారు దాడి చేసి రెండు నెలల పసి కూనను కాలితో తన్నడంతో మరణించిందని విన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందనీ తెలంగాణ రాష్ట్ర బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి శామల్ రాజ్ గుఱ్ఱంపల్లీ ఆరోపించారు.ఈ దుర్మార్గపు కులహంకార దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను.దర్శనం లేకున్నా మాయే అని అక్కడికి వెళ్ళకుండా ఉన్నా ఆ చిట్టి తల్లీ బలికాకుండా ఉండేది. స్వామివారు తన దర్శనానికి వచ్చిన ఆ కుటుంభం ఆ కుల అహంకారుల దాడి నుండి కాపాడలేక పోయారు.పసి బిడ్డ ప్రణాలూ కాపాడ లేక పోయారు.!అంటే దీనితో ఈ దేవుళ్ళు కల్పితాలనడానికి బలం



చేకూర్చుతుంది.ఏ మతం వారి దేవుళ్ళ కోసమైనా మనషులే ఖర్చు పెట్టుకుని ఎంతో కొంత నష్టపోతారే గానీ దేవుళ్ళు మనుషులకు ఏమీ ఇవ్వరు,చెయ్యరు,లోకంలో మనుషులు కొలిచే ఆరాధించే అందరి మతాల దేవుళ్ళు ఏదో ఒక వర్గం వారు తమ స్వార్థం కోసం సృష్టించుకున్న కల్పితాలే అన్న అభిప్రాయం కలుగక మానదు.దేవుళ్ళైనా మరేదైనా వాస్తవం కానీ కల్పితాలైతే,వాటితో ఓవర్గం వారే లాభ పడుతూ మెజార్టీ ప్రజలు దేవునికి ఖర్చు పెట్టి ఏంతో కొంత నష్టం పాలవుతున్నట్లయితే రాజ్యం జోక్యం చేసుకొని కల్పితాలను,మూఢ నమ్మకాలను నిర్మూలించి ప్రజలు నష్టాలకు గురి కాకుండా చూడాలి.కానీ రాజకీయ ప్రయోజనం కోసం పాలక పార్టీలు పట్టించుకోక పోగా ప్రోత్సహిస్తున్నాయి.ఇది విచారకరం కల్పితాలని తెలిసిన విద్యావంతులైన మేధావులు ఎవరైనా ప్రజలను చైతన్యం చేయ ప్రయత్నిస్తే మనోభావాలు దెబ్బతిన్నాయంటూ కొందరు ఇబ్బందులకు గురి చేస్తారు.అలాంటి వారిని నేను అడుగుతున్నా మరి నాగర్ కర్నూల్ జిల్లాలో స్వామి దర్శనానికి వచ్చిన పాపానికి ఆ కుటుంబం మీద జరిగిన కుల అహంకార దాడి,ఆ దాడిలో ప్రాణమే బలైపోయిన అబం శుభం తెలియని రెండు నెలల పసికూన మనోభావాల సంగతేమిటి అని తెలంగాణ రాష్ట్ర బహుజన ముక్తి పార్టీ ప్రధాన కార్యదర్శి గుఱ్రంపల్లి శామల్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దెబ్బతిన్న నరాలకు ఆధునిక శస్త్ర చికిత్స

### మెడ,భుజాల గాయాలపై అవగాహన సదస్సు యశోద హాస్పిటల్ వైద్యులు పి.ప్రకాష్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 26 నేటి శుభోదయ : ప్రమాదవశత్తు దెబ్బతిన్న నరాలకు ఆధునిక పద్ధతిలో శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు యశోద హాస్పిటల్ (హైటెక్ సిటీ)వైద్యులు పి.ప్రకాష్ వెల్లడించారు.గురువారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో మెడ,భుజాల గాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం.ఈ బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీతో చేతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయన్నారు.అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల వలన గాయాలు కావడం చాలా సాధారణమన్నారు.ముఖ్యంగా ఈ నరాల గాయాలు యవ్వనంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ గాయాలు ఎక్కువగా జరుగుతుంటాయన్నారు.ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యున్ని సంప్రదించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారన్నారు.సరియైన సమయంలో నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఫలితాలు రావడంలో చాలా తేడా ఉంటుందన్నారు.ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలన్నారు.నరాల గాయాలు అయిన వ్యక్తుల చేతిలో కదలికలు ఉండకపోవడం,చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం,మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం,పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయన్నారు.ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది వైద్యున్ని సంప్రదించడంలో జాప్యం చేస్తూ ఫిజియోథెరపీ చేయకుండా సరియైన సమయంలో వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత ఫలితాలు చూడలేకపోతుంటామన్నారుచేతి నరాలు దెబ్బతిన్నప్పుడు నరాల శస్త్ర చికిత్సలు చేసే వైద్యులని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు,స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చన్నారు. చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని,తెగిన నరాలని జోడించడం కానీ లేదా తెగిన నరాలకి వేరే నరాలను జోడించడం,కండరాలను జోడించడం వల్ల టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ కారణంగా చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుందన్నారు.ఇలాంటి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యున్ని సంప్రదించి బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ కు తగిన వైద్యం తీసుకొవలన్నారు.ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్టక్టివ్ సర్జన్,బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించారు.

## సరస్వతీ శిశు మందిర్ విద్యానికేతన్య భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేటలో నిర్మించిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ విద్యానికేతన్య భవనాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు పునాదులు బాల్య దశలోనే పడతాయని పేర్కొన్నారు. ఇలాంటి శిశు మందిరాల ద్వారా విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు కూడా పెంపొందుతాయని, దాంతో పిల్లల ప్రవర్తనలో క్రమశిక్షణ, నైతికత, సామాజిక బాధ్యత వంటి లక్షణాలు అలవడతాయని తెలిపారు. విద్యా రంగంలో ఇలాంటి సంస్థలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ సర్కిల్‌కు సంబంధించిన స్థానిక నాయకులు, నిర్వాహకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలపై మాజీ కార్పొరేటర్ దృష్టి




నేరేడ్ మెట్, ఫిబ్రవరి 26:(**నేటి శుభోదయ):** డ్రైనేజీ, వాటర్‌లైన్, రహదారి పనులపై అధికారులకు ఆదేశాలు డివిజన్ పరిధిలో కాలనీ వాసుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి శనివారం పర్యటించి సమస్యలను పరిశీలించారు. వినాయక్‌నగర్ లైన్ నంబర్--17లో డ్రైనేజీ కారణంగా రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే రేణుక నగర్‌లో బాక్స్ డ్రెయిన్ పనులు పూర్తయినప్పటికీ వాటర్‌లైన్ పనులు చాలా రోజులుగా



పెండింగ్‌లో ఉన్నాయని గుర్తించారు. అధికారులతో మాట్లాడి రేపటినుంచే పనులు ప్రారంభించాలంటూ ఆదేశించారు. తదనంతరం జేకే కాలనీలో సాగుతున్న నూతన రహదారి పనులను పరిశీలించిన రాజ్యలక్ష్మి, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, కాలనీ వాసులు, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, సాయి సురేష్, జగదీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ అడవుల్లో పులి సంచారం నాలుగు బృందాలతో గాలింపు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: సిరికొండ ఆటవి శాఖ పరిధిలోని పులి సంచరించే మార్గాలను అన్వేషించడానికి నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా అటవీ సంరక్షణ అధికారి వికాస్ మీనా తెలిపారు. మండలంలోని పెద్దపులి సంచరించిన ఆనవాళ్లు ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని రేంజ్ అధికారి నర్సింగ్ రావుకి సూచించారు. అటవీ ప్రాంతంలోకి ఎవరు వెళ్లకూడదని పేర్కొన్నారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం నలుగురు గైర్హాజరు




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ధర్పల్లి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. 299 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 294 మంది విద్యార్థులు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయని విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలని ప్రిన్సిపల్ సూచించారు.

## మండల కేంద్రంలో పారిశుద్ధ్య డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ధర్పల్లి మండల కేంద్రంలోని ఏడవ వార్డులో ఎన్నో ఏళ్ల నాటి డ్రైనేజీ సమస్యకు మోక్షం లభించింది. వర్షాకాలంలో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ చొరవతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ పనులు చేపట్టడంపై వార్డు సభ్యులు నిమ్మల వినయ్, కాలనీవాసులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కేంద్రంలో పారిశుద్ధ్య డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ధర్పల్లి మండల కేంద్రంలోని ఏడవ వార్డులో ఎన్నో ఏళ్ల నాటి డ్రైనేజీ సమస్యకు మోక్షం లభించింది. వర్షాకాలంలో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ చొరవతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ పనులు చేపట్టడంపై వార్డు సభ్యులు నిమ్మల వినయ్, కాలనీవాసులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు హైకోర్టు ముందుకు వచ్చింది

### అక్రిడిటేషన్ కార్డుల గడువు ఏప్రిల్ 30,2026 వరకు పొడిగింపు.

హైదరాబాద్,ఫిబ్రవరి 26(నేటి శుభోదయ):గణనీయమైన పరిణామంలో,జి.ఓ.103 ద్వారా సవరించబడిన జి.ఓ.ఎం.ఎస్.నం.252 చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన కేసులో,తెలంగాణ హైకోర్టు ఏప్రిల్ 30,2026 వరకు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు కొనసాగించాలని ఆదేశించింది.ప్రభుత్వ ఆదేశాలను ప్రశ్నిస్తూ,తీర్పు పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ సౌకర్యాల రక్షణ కోరుతూ తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ల నుండి ఈ విషయం తలెత్తింది.పిటిషనర్ల తరపున న్యాయవాది బర్కత్ అలీ ఖాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.విచారణ సందర్భంగా,వర్కింగ్ జర్నలిస్టుల వృత్తిపరమైన కార్యక్రమాలకు అంతరాయం కలగకుండా ఉండటానికి,తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటును రెండు నెలలు తాత్కాలికంగా పొడిగించాలని నిర్ణయించిందని స్పెషల్ అడ్వకేట్ జనరల్ సమర్పించారు.ఈ వాదనలను నమోదు చేస్తూ,ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు ఏప్రిల్ 30,2026 వరకు చెల్లుబాటులో ఉంటాయని కోర్టు ఆదేశించింది.జి.ఓ.నం. 252,సవరించిన జి.ఓ.103 కు సవాలును పరిష్కరిస్తూ వివరణాత్మక కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి కోర్టు రాష్ట్రానికి సమయం ఇచ్చింది.కౌంటర్ దాఖలు చేసిన తర్వాత ఈ విషయం తదుపరి విచారణకు జాబితా చేయబడే అవకాశం ఉంది.ఈ విషయం నాలుగు వారాల తర్వాత పోస్ట్ చేయబడుతుంది.ఇంతలో,తెలంగాణ అంతటా గుర్తింపు పొందిన జర్నలిస్టులు పొడిగించిన కాలంలో అంతరాయం లేకుండా అధికారిక యాక్సెస్,సంబంధిత సౌకర్యాలను పొందడం కొనసాగిస్తారు.

## అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుంది

### మంత్రి తుమ్మలపై విమర్శలు, ఆరోపణలు అర్థరహితం

### నగర కాంగ్రెస్ నాయకులు మునగాల బాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: 19వ డివిజన్ ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల కబ్జాల తొలగింపు సరైనదేనని, సి సి ఎల్ ఏ ఆదేశాల మేరకే ఆక్రమణల తొలగించారని సిటీ నగర కాంగ్రెస్ నాయకులు మునగాల బాలు పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపులో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిపక్షలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై కొందరు కావాలని చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేద ప్రజల పక్షాన, అభివృద్ధి పక్షాన ఉంటారని ప్రస్తావించారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే పేర్కొన్నారని, అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారని పేర్కొన్నారు. సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు. నిజమైన పేదలు ఎవరు ఆందోళన చెందవద్దని, అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అండగా ఉంటారని మునగాల బాలు స్పష్టం చేశారు.

## నందుపల్లి గ్రామంలో డ్వాక్రా నూతన భవనం ఏర్పాటు


### సర్పంచ్ దేశపాగ నరసింహ




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 26:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ నందుపల్లిలో నూతనంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద అక్షరాల 10 లక్షల రూపాయలు డ్వాక్రా భవనానికి మంజూరు అయినందున డ్వాక్రా భవనానికి ముగ్గు పోయించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో... పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ మహేశ్వరం ( ఏఈ) రాంప్రసాద్ రెడ్డి , సర్పంచ్ దేశాపాగ నర్సింహా , ఉప సర్పంచ్ షేక్ ఏజాస్, కల్వకోల్ మహేందర్, రంగుల రవి, ఆకన్పల్లి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి సొంటి జానయ్య , మహమ్మద్ ఖాయం ఖాన్, పంచాయతీ కార్యదర్శి సొంటి జానయ్య,దేశాపాగ వెంకటేష్ , కొమ్మ రవీ, గ్రామంలో ఉన్న పెద్దలు మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## “అరైవ్ అలైవ్ - 2026” రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్




సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 26 నేటి శుభోదయ ప్రతినిధి: రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి రక్షించాలనే లక్ష్యంతో గౌరవ డీజీపీ గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే “అరైవ్ అలైవ్ -- 2026”. జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు ఈ రోజు తేది 26.02.2026న జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులు మరియు వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డు పై పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతరుల తప్పులు, నిర్లక్ష్యం లేదా ఆకస్మిక పరిస్థితులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపాలని ఎస్పీ సూచించారు.



# రైతులకు అందని భరోసా! శ్రీనివాస్ యాదవ్




రైతు భరోసా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శ్రీనివాస్ యాదవ్

సమయానికి రాని సర్కారు సాయం

నాట్లు వేసే సమయంలో అందని పైకం

పెట్టుబడి కోసం అప్పులు చేసిన రైతాంగం

ముఖ్యమంత్రి మాటకూ గతి లేని వైనం

మున్సిపల్ ఎన్నికలు ముగియగానే వేస్తామన్న సీఎం!

గడువు దాటినా ఇయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం

నేటిశుభోదయ: తలకొండపల్లి: రాష్ట్ర రైతులందరికీ రైతు భరోసా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తలకొండపల్లి మండలం మాజీ ఎంపీపీ సి ఎల్, శ్రీనివాస్ యాదవ్.రైతుబంధు కింద కేసీఆర్ ఇస్తున్నది రూ.10 వేలు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం



వచ్చినంక రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తాం. రెండు పంటలకే ఎట్ల ఇస్తరు. మేము వచ్చాక మూడు పంటలకు ఇస్తాం”.. ఇవి ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక పెట్టుబడి సాయం పథకానికి భరోసా లేకుండా పోయింది. రైతు భరోసా ప్రభుత్వం వెయ్యకపోవడంతో రైతుల అగ్రహారంతో ఉన్నారని ప్రభుత్వం వెంటనే రైతు భరోసా విడుదల చేయాలని తలకొండపల్లి మండలం మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అసలు వస్తుందో..రాదో కూడా తెలియని సందిగ్ధత నెలకొన్నది.ఎన్నికలు వచ్చినయంటే చాలు రైతుభరోసా గుర్తుకొస్తది.ఉమ్మడి జిల్లాలో 5.50 లక్షల మంది ఎదురుచూపులు రైతుబంధు కింద కేసీఆర్ ఇస్తున్నది రూ.10 వేలు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక రైతుభరోసా కింద ఎకరాకు రూ.15వేలు ఇస్తాం. రెండు పంటలకే ఎట్ల ఇస్తరు.మేము వచ్చాక మూడు పంటలకు ఇస్తాం”.. ఇవి ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక పెట్టుబడి సాయం పథకానికి భరోసా లేకుండా పోయింది.అసలు వస్తుందో.. రాదో కూడా తెలియని సందిగ్ధత నెలకొన్నది. ఎన్నికలు వచ్చినయంటే చాలు రైతుభరోసా గుర్తుకొస్తది.ఎలక్షన్లు అయిపోయినాక దాని ఊసే ఉండదని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. సెప్టెంబర్ మాసంలో వేయాల్సిన డబ్బులు ఫిబ్రవరి వచ్చినా వేయలేదని అన్నదాత ఎదురు చూస్తున్నాడని,ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు రైతు భరోసా నగదు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన శ్రీనివాస్ యాదవ్

# మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎవరికీ మతి భ్రమించిందో ప్రజలే గమనిస్తున్నారు

### మంథని బోయినిపేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి



మంథని, ఫిబ్రవరి-26, నేటి శుభోదయ: మంథని మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత ఎవరికీ మతి భ్రమించిందో బోయినిపేట ప్రజలే గమనిస్తున్నారని బోయిన్ పేట్ 6వ వార్డ్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి అన్నారు. గురువారం బోయినిపేట లో వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ప్రజలతో ఎన్నోకోబడ్డ ఒక బీసీ మహిళా కౌన్సిలర్ ని మతి భ్రమించిందని మాట్లాడుతున్న అవివేకుల విజ్ఞతకే వదిలేస్తున్నిమని అన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన ఒక మహిళా ప్రజాప్రతినిధిని గౌరవించలేని సంస్కారహీనులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వారిని ఎలా ఉపేక్షిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇందిరమ్మా ఇల్లులకు సంబంధించిన అధికారులే ఎన్నికల ముందు ఇందిరమ్మ ఇల్లుల లబ్దిదారుల్లో ఆర్థిక పరిస్థితులు సరిగా లేని నిరుపేదలకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత మేము గెలిచాక మా దగ్గరికి వచ్చిన ఆ పేదలకు నాయ్యం చేయాలనీ ఒక మంచి ఉద్దేశంతో ఏఈ ని సంప్రదించిగా వారి సమక్షంలోనే ఇల్లులు కట్టే మేస్త్రిని పిలిపించి లబ్దిదారుల ముందే సంబంధిత అధికారితో మాట్లాడించడం జరిగిందని,దీనిని జీర్ణించుకొని కొందరు కాంగ్రెస్ నాయకులు పేద ప్రజల పొట్టకొడుతూ వాట్సప్ గ్రూపుల్లో ఇష్టానుసారంగా పోస్టు పెడుతూ ఆ యొక్క మేస్త్రికి సంబంధిత అధికారులను బెదిరింపులకు గురిచేస్తే ఆ యొక్క మేస్త్రి బయపడి తెల్లారే పని మొదలు పెడుతమని చెప్పి ఇప్పటి వరకు రాకపోవడంతో ఇల్లులు కూల్చి వేసుకొని పిల్ల పాపలతో రోడ్డు మీద జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండని అన్నారు. ఇందిరమ్మా ఇండ్ల కమిటీ సభ్యులమని చెప్పుకునే వారికి ఒకటే చెప్తున్నామని, బోయినిపేట్ నిరుపేదల జోలికి వచ్చిన వారిని బెదిరించిన ఊరుకునేది లేదని, వీలైతే వారికి తోడుగా నిలబడండి అని లేదంటే బోయిని పేట్ జనం ఇచ్చిన తీర్పు ప్రకారం ఇంట్లో కూర్చోండని, మా బోయిన్ పేట్ ప్రజల దగ్గర డబ్బులు లేవు కావచ్చు కాని చాలా విజ్ఞాన వంతులని, అందుకే ఎవరికీ పదవులు ఇవ్వాలో ఎవరిని ఇంట్లో కూర్చోబెట్టాలో నిర్ణయించి వారి ఓటు అనే ఆయుధంతో తీర్పు చెప్పారని,ఇకనైనా పెద్దలు మంత్రి శ్రీధర్ బాబు ఇలాంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఒక బీసీ మహిళా ప్రజాపతినిధిని గౌరవించలేని, ఇలాంటి సంస్కార హీనులను దూరం పెట్టి నిరుపేద పేద ప్రజలకు మీరు ఇచ్చే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరుతున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు మత్స్యశాఖ అధ్యక్షులు క్రాంతి ఇందిరమ్మా ఇల్లుల లబ్దిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తమిళ గాంధీ నల్లకన్ను మరణం తీరనిలోటు

### సిపిఐ నాయకుల నివాళులు.




రాజేంద్రనగర్,ఫిబ్రవరి26(నేటి శుభోదయ):ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు,సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు,101 సంవత్సరాలు జీవించిన తమిళ గాంధీ నల్ల కన్ను మరణించడం తమిళ ప్రజలకే కాకుండా దేశంలోని అట్టడుగు వర్గాల వారికి తీరనిలోటని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ సిపిఐ రాజేంద్రనగర్ మండల ఆధ్వర్యంలో సిపిఐ రాజేంద్రనగర్ ఏఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ సమావేశం మండలం కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగిన దానికి సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ..1925 డిసెంబర్ 26న తమిళనాడులో నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అవమానాలకు గురై తన 17వ ఎటలో సిపిఐ సభ్యత్వాన్ని తీసుకొని స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని సుమారు 7 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి విడుదలై ప్రజల కోసమే నిత్యం పోరాటం చేశారని దానికి గుర్తింపుగా తమిళనాడులో ప్రజలు వారిని తమిళ గాంధీగా పిలుచుకుంటారని అన్నారు.మండల కార్యదర్శి కన్నవారి నరసింహారెడ్డి మాట్లాడుతూ..ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరూ నల్ల కన్ను గారిని ఎంతో గౌరవించేవారు అని,ముఖ్యంగా కరుణానిధి నల్ల కన్నును తన కన్నుగా అభివర్ణించారని,అదేవిధంగా స్టాలిన్ నల్లకన్నుని ముఖ్యమంత్రి అయ్యాక ఆశీర్వాదం తీసుకున్నారని ఇలా తమిళ ప్రజలు మొత్తం నల్ల కన్నుని ఒక గొప్ప నాయకుడిగా భావించే వారిని కానీ వారు నేడు అనారోగ్య కారణాలతో చనిపోవడం తమిళ ప్రజలకు,ముఖ్యంగా అట్టడుగు వర్గాల ప్రజలకు తీరని లోటని అన్నారు.జీవించి ఉన్నప్పుడే కాకుండా మరణించాక కూడా వారి మృతదేహాన్ని వైద్య విద్యార్థుల శిక్షణ కోసం గవర్నమెంట్ మెడికల్ హాస్పిటల్ కి రాసి ఇచ్చి మరణాంతరం కూడా ప్రజల కోసమే జీవించిన వ్యక్తి అని కొనియాడారు.అలాంటి వారు నడిచిన మార్గంలో సిపిఐ కార్యకర్తలు నడిచి వారు కలలు కన్నా సమ సమాజం కొరకు పాటుపడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలిలు ఘటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు భారత జాతీయ మహిళా సమైక్య రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కన్యగారి లక్ష్మి,ఏఐటీయూసీ కుక్కునూరు వాణి,సిపిఐ కార్యాలయం కార్యదర్శి జి సత్యం,ఎర్రబోడు కార్యదర్శి పాండు,కే ఎన్ చారి,మండల కౌన్సిల్ సభ్యులు సిపిఐ నాయకులు దర్శనాల శ్రీనివాస్,మన్మారి శంకర్,రాజు, మహేంద్ర,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 26 నేటి శుభోదయ : బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు.గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా,విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు.నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి,ప్రథమ చికిత్స సదుపాయం,ఏ.ఎన్.ఎం,టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు.పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని,ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా,పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు.సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

# కాంగ్రెస్ ఇండ్లు కూల్చిన చోటే,ఇండ్లు కట్టించే బాధ్యత మాది



**బిఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కేటీఆర్**
**ఖమ్మం వెలుగుమట్లలో వందలాది పేదల ఇండ్లను కూల్చేసిన కాంగ్రెస్ సర్కార్**
**బాధితులకు అండగా నిలిచి, ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**
**కాంగ్రెస్ కూల్చివేతలపై శాసనసభ నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం చేస్తాం**
**ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమేనా?**
**పట్టాలు, పన్ను రశీదులు ఉన్నా మెడలు పట్టి గెంటేస్తారా?**
**అర్ధరాత్రి అరాచకం, నోటీసులు లేకుండా కూల్చివేతలా? ఖమ్మం బాధితుల కన్నీటి గాథ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం వెలుగుమట్లలో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ఇళ్ల కూల్చివేత బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్





ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం పరామర్శించిన సమయంలో హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. బాధితులు తమ కన్నీళ్లను ఆపుకుంటూ, తమ వద్ద ఉన్న భూమి పట్టా కాగితాలు, ప్రభుత్వానికి కట్టిన ఆస్తి పన్ను రశీదులు, ఇంటి పన్ను కాగితాలు, విద్యుత్ కనెక్షన్ కోసం కట్టిన డీడీలను కేటీఆర్ కి చూపించారు. "అన్నా, ఇవన్నీ ప్రభుత్వమే ఇచ్చిన కాగితాలు కదా, మరి మా ఇళ్లను ఎలా కూలుస్తారు?" అంటూ వారు తమ ఆవేదనను వెళ్లగక్కారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జీవోల ప్రకారం దరఖాస్తు చేసుకుని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నివసిస్తున్న తమను, ప్రస్తుత ప్రభుత్వం అర్ధరాత్రి వేళ దౌర్జన్యంగా ఖాళీ చేయించిందని వారు వాపోయారు.

### ప్రభుత్వ వైఖరిపై కేటీఆర్ ఆగ్రహం

బాధితుల వద్ద ఉన్న అన్ని రకాల ధృవీకరణ పత్రాలను పరిశీలించిన కేటీఆర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన "ఇందిరమ్మ రాజ్యం"లో, ఉన్న ఇళ్లను కూలగొట్టడం అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రభుత్వమే ఇచ్చిన పట్టాలు, భూదాన్ బోర్డు పత్రాలు, కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, కనీస నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను ధ్వంసం చేయడం అమానుషమని ఆయన విమర్శించారు. ఖమ్మంలో 150 ఇళ్లతో పాటు, మహబూబ్ నగర్‌లో దివ్యాంగుల ఇళ్లను కూడా కూల్చివేయడం ఈ ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. కేవలం ఆర్డీవోను బదిలీ చేస్తే సరిపోదని, బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

### బాధితులకు భరోసా, పునరావాస హామీ

కూల్చివేతకు గురైన కుటుంబాలకు కేటీఆర్ అండగా నిలిచారు. "మీరు ఎవరూ అధైర్యపడకండి, ఏడవకండి, మీ అందరికీ మళ్ళీ ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి, గృహప్రవేశాలు చేయించే బాధ్యత నాది" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ పోరాటంలో భాగంగా కలెక్టర్, చీఫ్ సెక్రటరీలను కలిసి బాధితుల పక్షాన నిలబడతామని చెప్పారు. శాసనసభ, శాసనమండలి వేదికలుగా ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పేదల పక్షాన పోరాడాలని కేసీఆర్ ప్రత్యేకంగా చెప్పారని, బాధితులు ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరారు.

### న్యాయ పోరాటంపై స్పష్టత

ప్రభుత్వం బాధితులను విడదీసే ప్రయత్నం చేస్తుందని, కానీ



అందరూ కలిసికట్టుగా ఉంటేనే విజయం సాధించగలమని కేటీఆర్ సూచించారు. కలెక్టర్ తమతో అబద్ధాలు చెప్పారని బాధిత మహిళలు ఫిర్యాదు చేయగా, అధికారులు మరియు ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగడతామని ఆయన భరోసా ఇచ్చారు. చట్టపరమైన అన్ని ఆధారాలు బాధితుల వైపు ఉన్నాయని, కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ వారికి ధైర్యాన్ని నూరిపోశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల బాధిత నిరుపేదలకు ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

**భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారంలో గూడు కోల్పోయిన నిరుపేదలకు ప్రభుత్వమే స్వయంగా పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బాధితుల పట్ల ప్రభుత్వం సానుభూతితో, మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. రెక్కల కష్టంతో పైసాపైసా కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లు కళ్లెదుటే కూలిపోవడంతో ఆ పేదలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలకు ఇప్పుడు కేవలం ఖాళీ స్థలాలు చేతిలో పెడితే, మళ్లీ లక్షల రూపాయలు అప్పులు చేసి సొంతంగా ఇళ్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత వారికి లేదని ఆయన గుర్తుచేశారు. అందుకే, ప్రభుత్వం మరింత ఉదార స్వభావంతో ఆలోచించి, ఇళ్లు కోల్పోయిన అర్హులైన బాధిత కుటుంబాలందరికీ 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' లేదా రాష్ట్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాల కింద నేరుగా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న పక్కా ఇళ్లనే మంజూరు చేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎటువంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని, తద్వారా నిజమైన బాధితులందరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. ఒకపక్క ప్రభుత్వ భూములను రక్షించే చర్యలు తీసుకుంటూనే.. అమాయకులైన పేదలకు నకిలీ పత్రాలు సృష్టించి అంటగట్టిన అసలు భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పేదలను మోసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నప్పుడే ఇలాంటి మోసాలు పునరావృతం కాకుండా ఉంటాయన్నారు. వెలుగుమట్ల భూముల వ్యవహారంలో నిరాశ్రయులైన పేదలకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగి, వారికి సొంత ఇళ్లు దక్కేంత వరకు భారతీయ జనతా పార్టీ వారికి అండగా నిలుస్తుందని, వారి పక్షాన పోరాడుతుందని సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## 10వ తరగతి ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం సందర్శన

**ఎన్ శంకర్,మండల విద్యాధికారి,**



సదాశివపేట ఫిబ్రవరి 26 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కోసం వెరిఫికేషన్ టీం జిహెచ్ఎం-నాగభూషణం సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా టీం సభ్యులు రికార్డులు, మార్కుల నమోదు విధానం, ప్రాజెక్ట్ వర్క్ మరియు ఫార్మేటివ్ అసెస్మెంట్ వివరాలను పరిశీలించారని, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ప్రోగ్రెస్ రిపోర్టులు మరియు సబ్జెక్ట్ వారీగా మార్కుల ఎంట్రీలను జాగ్రత్తగా పరిశీలించారని, ఇంటర్నల్ మార్కులు పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారని, విద్యార్థుల అకడమిక్ ప్రగతిని మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలు అందించారని తెలిపారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వెరిఫికేషన్ టీంకు అవసరమైన రికార్డులు సమర్పించారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన మండల తహసిల్దార్




నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ధర్పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 400 మంది విద్యార్థులకు తహసిల్దార్ శాంత పరీక్షలకు ప్యాడ్లు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శాంత మాట్లాడుతూ తన తండ్రి 1972 సంవత్సరంలో ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారని, ఆయన జ్ఞాపకార్థం విద్యార్థులకు ఈ సాయం అందించినట్లు తెలిపారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు.

## విద్యార్థులకు రహదారి భద్రతా పై అవగాహన పెంపొందించుకోవాలి

**సదాశివపేట సీఐ డి.వెంకటేష్**




సదాశివపేట ఫిబ్రవరి 26 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో విద్యార్థుల భద్రత, రహదారి భద్రతపై అవగాహన పెంపొందించుటకు "అరైవ్-అలైవ్" కార్యక్రమాన్ని స్థానిక సీఐ డి.వెంకటేష్ నిర్వహించడం జరిగిందని మండల విద్యా అధికారి ఎన్ శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ముందు గా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రహదారి నియమాలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, జాగ్రత్తగా ప్రయాణించే విధానాలు వంటి అంశాలపై అవగాహన, అదనంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక చర్చలు, ప్రసంగాలు, పోస్టర్ ప్రదర్శనలు మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించబడతాయని,విద్యార్థులు సురక్షితంగా ప్రయాణించడం ప్రతి ఒక్కరి బాధ్యత. చిన్న వయస్సులోనే రహదారి భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రామకోటయ్య, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొనాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సిఐజి గ్రూపులను కొనసాగించాలి

**టియుసిఐ,సిఐటియు,ఏఐటీయూసీ సంఘాల డిమాండ్.**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఫిబ్రవరి 26 నేటి శుభోదయ: మున్సిపల్ కార్మికుల సిఐజి గ్రూపులను కొనసాగించాలని,ఏజెన్సీ కార్మికులతో కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుసీఐ, ఎఐటియుసి,సిఐటియు సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఓమయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రమేష్ బాబులు మాట్లాడుతూ.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో ఔట్సోర్సింగ్ కార్మికులతో ఇప్పటికే కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులు (సిఐజి) ఉన్నాయన్నారు.ఇవి కాకుండా ఔట్సోర్సింగ్ ఏజెన్సీలో 330 మంది కార్మికులు ఉన్నారన్నారు.ఇప్పటికే ఉన్న సిఐజి గ్రూపులను రద్దుచేసి కొత్త గ్రూపులు ఏర్పాటు చేయాలనుకోవడం సరైంది కాదన్నారు.అందువల్ల పనిభారం పెరుగుతుందన్నారు.ఇప్పటికే ఉన్న సిఐజి గ్రూపులను కొనసాగిస్తూ,అవుట్సోర్సింగ్ ఏజెన్సీ 330 మంది కార్మికులను 20 నుండి 25 మందితో ఒక గ్రూపుగా ఏర్పాటు చేయాలన్నారు.మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారు.అదేవిధంగా ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ యూనిఫామ్,సబ్బులు,నూనెలు,రక్షణ పరికరాలు ఇవ్వాలని కేటగిరీల వారీగా ఇతర మున్సిపల్ కార్పొరేషన్ లో ఇస్తున్నట్లు వేతనాలు చెల్లించాలని,పిఎఫ్,ఈఎస్ఐలలో ఉన్న తప్పులను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు రాజేశ్వర్,కిరణ్,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పునశ్చరణ.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం(నేటిశుభోదయ)ఫిబ్రవరి 26.: ధర్పల్లి మండలంలోని పది పాఠశాలలకు చెందిన 389 మంది పదవ తరగతి విద్యార్థులకు గత మూడు నెలలగా పునరుచ్చరణ(రివిజన్) నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. మార్చి 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామన్నారు. పరీక్షల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## కన్నుల విందుగ ధ్వజస్తంభం ప్రతిష్ట

**మహా అన్నదానం**
**పసుపు కుంకుమలతో గ్రామ మహిళలు**
**వేద పండితుల పురోహితులతో గురుపూజోత్సవం**
**తండోపతండాలుగా భక్తజనం**



వైరా నేటి శుభోదయ: వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో గురువారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ట వేద పండితుల, పురోహితుల మంత్రోచ్ఛరణతో ప్రతిష్ట జరిగింది. ఈ ప్రతిష్టకు సిరిపురం భక్త ప్రజానికమే కాకుండ చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి వారి మొక్కులను తీర్చుకోవటం జరిగింది. దాదాపుగా 4000 వేల నుంచి 5 వేల దాకా భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమన్నారాయణ హనుమాన్ గోషాలను 23 గోవులతో సిరిపురంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గోశాల ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి భారత్ కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన గోశాలగా ఖ్యాతి నుంది.



శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గో సంరక్షణ ధర్మ బద్ధకంగా ఉన్నదని శ్రీమన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, కందిబండ కుటుంబ సభ్యులు, వైరా మండల అర్చకుల కమిటీ సభ్యులు, సిరిపురం గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండలం మద్రాజుపల్లి సర్పంచ్ రావూరి కోటేశ్వరరావు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరా ఎసిపి సారంగపాణిని మర్యాదపూర్వకంగా కలిసిన నంబూరి రామారావు తదితరులు



**నేటి శుభోదయ.: వైరా ఏసిపి సారంగపాణిని వైరా ఆర్యవైశ్య నాయకులు నంబూరి రామారావు రీజియన్ పెనుగొండ ఉపేందర్ రావు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు... ఈ సందర్భంగా ఆయనకుపుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు... ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు నాళ్ళనాగేశ్వరరావు అబ్బూరి రమేష్ వాసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు**

## మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను సన్మానించిన నంబూరి రామారావు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ డాక్టర్ కాపా మురళీకృష్ణను వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ను వైరా దాల్మిల్ అసోసియేషన్ సభ్యులు లయన్ నంబూరు రామారావు ఘనంగా సన్మానించారు



వీరితో పాటుగా 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి 2వార్డ్ కౌన్సిలర్ తిరుపతి శివకుమారి 5 వార్డ్ కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి 9వ వార్డు కౌన్సిలర్ కట్ల సంతోష్ 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతను13 వార్డ్ కౌన్సిలర్ ముళ్లపాటి విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు అనంతరం మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రావు కొల్లా రాంబాబు కట్ల సురేష్ తాటి కొండ రాము నూకల ప్రసాదరావు చింతలపూడి వెంకటేశ్వరరావు నాళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాసాయిస్ఫూర్తి కి ఓణీల అలంకరణ వేడుక






వైరా నేటి శుభోదయ: వైరాలోని కామిశెట్టి కళ్యాణమండపం నందు గురువారంసరిపుడి రాము మౌనిక దంపతుల కుమార్తె సాయిస్ఫూర్తికి ఓణీ అలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు అతిథులు బంధువులు స్నేహితులు చిరంజీవి సాయిస్ఫూర్తిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ టి పి సి సి ప్రధానకార్యదర్శి కట్ల రంగారావు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి కట్ల నాగరాజు కట్లశ్రీకాంత్ పోలూరి సైదులు పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులు వై బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు తాతయ్య నాయనమ్మ సరిపుడి నరసింహారావు లక్ష్మి అమ్మమ్మ పత్తిపాక లక్ష్మి తదితరులు ఆశీర్వదించారు

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులును పరామర్శించిన

**సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్**



సదాశివపేట ఫిబ్రవరి 26 నేటి శుభోదయ ప్రతినిధి : హైదరాబాద్ గచ్చిబౌలి, లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సదాశివపేట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులును పరామర్శించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్.కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని వారికి సూచిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జోగినాథ్ కూడా పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## టైలరింగ్ ద్వారానే మహిళలకు ఉపాధి అవకాశాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: టైలరింగ్ ద్వారానే మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని వక్తలు అభిప్రాయపడ్డారు. టైలరింగ్, బ్యూటిషన్ ట్రైనింగ్ సెంటర్స్ ను 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న, కృపా నీరజ ఇన్స్పెక్టర్ ఐటి అండ్ సి సిపి ఖమ్మం, శ్రీనివాసచారీ ఎస్ ఈ ఎన్ పిడిసిఎల్ ఖమ్మం, జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ వై రాధాకృష్ణ లతో కలిసి ప్రారంభించారు. ఖమ్మం నగరంలో గల సంబాని నగర్ ఏరియాలోని బీసీ కాలనీ నందు టైలరింగ్, బ్యూటిషన్ ట్రైనింగ్ ఉచితంగా నేర్పించడం జరుగుతుంది . ఈ ప్రాంత మహిళలు అందరు సద్వినియోగ పరుచుకోగలరు అని జె యస్ యస్ డైరెక్టర్ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, అతిధులు మాట్లాడుతూ స్వయం ఉపాధికి చక్కని మార్గం అన్నారు. స్త్రీ అంటే ఒక శక్తి అన్నిరంగాల్లో విజయపదం లో ముందుకు దూసుకొని పోవాలన్నారు. స్వయం ఉపాధి వలన మహిళలందరు ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.మనం భూమి మీద నివసించినంతకాలం ఈ టైలరింగ్ తో అనుబంధం ఉంట్టుదన్నారు,మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాలలో పోటీపడుతూ ముందుకు దూసుకొనిపోతున్నారు, టైలరింగ్, బ్యూటిషన్ కోర్సులు నేర్చుకోవడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్నది అంతగా డిమాండ్ ఉన్నది కానీ జన్ శిక్షన్ సంస్తాన్ ఉచితంగా ఈ ట్రైనింగ్స్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉద్దన్నారు. వీటిని మంచిగా నేర్చుకుని యువత, మహిళలు నైపుణ్యల పై దృష్టి నిలిపిఅభివృద్ధి చెందాలన్నారు. ఉచిత టైలరింగ్ బ్యూటీషియన్ శిక్షణ ను సద్వినియోగ పర్చుకొని కుటుంబానికి ఆసరావ్వాలి ఇంతే కాకుండా జన్ శిక్షన్ సంస్థన్ అందిస్తున్న వివిధ వృత్తివిద్య కోర్స్ లను సద్వినియోగం చేసుకోగలరని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం కార్పొరేషన్ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న కృపా నీరజ, శ్రీనివాసచారీ షాఖీనా, పుల్లయ్య చారీ ,లోకల్ లీడర్స్, జెఎస్ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, స్టాఫ్,రిసోర్స్ పర్సన్స్ యం. స్రవంతి, శాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో మిక్స్ డబుల్స్ విజేతగా మున్నూరు కాపు బిడ్డ

### మేఘ వర్షిత్ ను అభినందించిన మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పొదిల రవి కుమార్





ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న చీఫ్ మినిస్టర్ కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో 2025 మిక్స్ డబుల్. విభాగంలో ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ లో నివసిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు వేమన శ్రీనివాస్ కుమారుడు వేమన మేఘ వర్షిత్ కాంస్య పథకాన్ని సాధించి జిల్లా ఖ్యాతి ని రాష్ట్ర స్థాయి లో ఇనుమడింప జేశారు.విషయం తెలుసుకున్న మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పొదిల రవి కుమార్ సదరు యువకుడిని తన యింటికి ఆహ్వానించి ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం రవి మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థుల లో ప్రతిభ కు కొదవ లేదని వర్షిత్ నిరూపించారని అన్నారు.భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు శెట్టి రంగారావు, బొమ్మిశెట్టి రమేష్, మాటేటి రవి, చౌడం నరసింహరావు, జీవివి ఎల్ నరసింహరావు,సి హెచ్ .విప్లవ కుమార్, గుంటుపల్లి శ్రీదేవి, హారిక , తిరుమలశెట్టి జయ ప్రకాష్,యువకుడి తండ్రి వేమన శ్రీనివాస్ పాల్గొన్నారు.


## వైద్య రంగంలో కృత్రిమ మేధ పాత్ర పై ని యస్.బి.ఐ.టి. లో వర్క్‌షాప్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కృత్రిమ మేధ వైద్య రంగం పనితీరును పూర్తిగా మార్చివేసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్య పరీక్షలలో, ఇమేజ్ అనాలసిస్, రోబోటిక్ సర్జరీ, రోగ నిర్ధారణ పరీక్షలు వంటి ఆధునిక, సాంకేతిక సహాయాన్ని కృత్రిమ మేధ అందిస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ ప్రమోధపాత్రో ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మేషీన్ లెర్నింగ్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై మక్కువతో పాటు వినియోగం పై అవగాహనా కలిగిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. వివిధ ఎక్స్‌రేలు, ఎం.ఆర్.ఐ, సి.టి. స్కాన్, ఫాధాలజీ రిపోర్టులను విశ్లేషించి కచ్చితమైన వైద్యాన్ని సూచించటంలో ఎ.ఐ. ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యక్తి ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత అలవాట్లను సేకరించి జన్యుపరంగా సంక్రమించే వ్యాధులను గుర్తించవచ్చని కళాశాల వైస్‌చైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి డాక్టర్ ప్రమోధపాత్రో మాట్లాడుతూ కొత్త ఔషధాల తయారీలలో గతంలో జరిగిన జాప్యాన్ని కృత్రిమ మేధ ద్వారా త్వరగా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురాగలమని కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ తెలిపారు. రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ సమయంలో తక్కువ నష్టంతో త్వరగా కోలుకునే అవకాశాన్ని ఎ.ఐ. అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ ప్రసంగిస్తూ ఎ.ఐ. ప్రస్తుతం వ్యక్తి ధరించే వస్తువు రూపంలో మనిషిలో అంతర్భాగమైందని తెలిపారు. హార్ట్‌రేట్, రక్తపోటు, ఆక్సిజన్ లెవల్స్ వంటి నిరంతర డేటాను సేకరించి విశ్లేషించడంలో ఎ.ఐ. పాత్ర అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. (ఎ.ఐ. అండ్ ఎమ్.ఎల్) విభాగపు అధిపతి డాక్టర్ కె. స్ఫూర్తి, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు



మంథని, ఫిబ్రవరి-26 నేటి శుభోదయ: మంథని మీడియా డివిజన్ క్లబ్ సభ్యులు ముత్తారం ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ అక్కల నిర్మల- నారాయణ దంపతుల కుమారుడు విక్రమ్ వివాహం క్యాతనపల్లి మునిసిపల్ లోని అమ్మ గార్డెన్ లో జరుగగా ఈ వివాహ వేడుకల్లో మంథని మీడియా డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొని నూతన వధూ-వరులు రమ్య-విక్రమ్ లను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, మంథని మండల కన్వీనర్ మహావాది సతీష్ కుమార్ , ముత్తారం సాక్షి రిపోర్టర్ కుమార్, ముత్తారం సూర్య రిపోర్టర్ తిరుపతి యాదవ్, ఇంద్రప్రభ రిపోర్టర్ రవీందర్ తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ గా తెలంగాణ

### ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

### ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026 సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




మంథని, ఫిబ్రవరి-26 నేటి శుభోదయం: తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి లాజిస్టిక్ హబ్ లల్లో ఒకటిగా తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఆ దిశగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ ఇంటిగ్రేషన్, పాలసీ అండ్ రెగ్యులేటరీ ఫెసిలిటేషన్, సస్టైనబిలిటీ అండ్ గ్రీన్ లాజిస్టిక్స్, స్కిల్




డెవలప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ తో కూడిన 'ఫ్యూచర్ రెడీ ఎకో సిస్టం' అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముంబై లోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ లో 'మెస్సే ముంచెన్ ఇండియా(మెస్సే ముంచెన్ జర్మనీ అనుబంధ సంస్థ)' నిర్వహిస్తోన్న 'ట్రాన్స్ పోర్ట్ లాజిస్టిక్ ఇండియా 2026' సదస్సులో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... దేశ ఆర్థిక గమనాన్ని నిర్దేశించే కీలక రంగాల్లో ప్రధానమైన 'లాజిస్టిక్ రంగం'లో 2047 నాటికి తెలంగాణను తిరుగులేని శక్తిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. భౌగోళిక విస్తీర్ణంలో పదకొండు, జనాభాలో పన్నెండో స్థానంలో ఉన్న తెలంగాణ వాటా దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉందన్నారు. దీనిని 2047 నాటికి 10 శాతానికి పెంచాలనే సంకల్పంతోనే 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ కు శ్రీకారం చుట్టామన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేర్చాలనే లక్ష్య సాధనలో లాజిస్టిక్ రంగానిదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా గొలుసుల పునర్నిర్మాణం, ఏఐ ఆధారిత ఇంటెలిజెంట్ లాజిస్టిక్స్, సస్టైనబిలిటీ అనే మూడు ప్రధాన మార్పులు లాజిస్టిక్స్ రంగాన్ని సమూలంగా మార్చేస్తున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో భౌగోళికంగా మనకున్న అనుకూలతలను 'డిజైన్ అడ్వాంటేజ్'గా మార్చుకుని సత్తా చాటేలా ముందుకెళ్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్ -- 2, కొత్త ఎయిర్ పోర్టులు, డ్రై పోర్టు, తెలంగాణ లాజిస్టిక్స్ పాలసీ 2.0, లాజిస్టిక్ హబ్స్ తదితర ప్రాజెక్టులు ఈ రంగంలో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా మార్చుతాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఇతర భాగస్వామ్య పక్షాల సహకారంతో లాజిస్టిక్స్ రంగానికి అవసరమైన రెడీ టూ వర్క్ ఫోర్స్ ను తయారు చేస్తున్నామని పునరుద్ఘాటించారు. కేవలం వస్తువులను



ఉత్పత్తి చేయడమే కాకుండా, వాటిని ప్రపంచం ఊహించని వేగంతో డెలివరీ చేసి 'లాజిస్టిక్ పవర్ హౌస్'గా ఎదిగే సత్తా తెలంగాణకు ఉందని స్పష్టం చేశారు. మల్టీ మోడల్, రైల్ లింక్డ్ అసెట్స్, ఎయిర్ కార్గో, కోల్డ్ చైన్, గ్రేడ్ -- ఏ వేర్ హౌజింగ్, ఆటోమేషన్, డిజిటల్ ప్లాట్ ఫామ్స్, గ్రీన్ మొబిలిటీ తదితర కేటగిరీల్లో పెట్టుబడులు పెట్టి 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వేగవంతమైన అనుమతులు, పారదర్శకమైన పాలసీలు, ప్రోత్సాహకర విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# రైల్వే గేట్ల సమస్యతో ప్రజల రోజువారీ జీవితం అస్తవ్యస్తం

### జిల్లా హాస్పిటల్ కు వెళ్లే రోగులకు ఇబ్బందులు

### అత్యవసర సేవలకు ప్రాణ నష్టం కలిగే అవకాశాలు

### ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ పాస్ పట్టణ వాసుల కోరిక

### సమయానికి చేరుకోలేక ఉద్యోగుల తీవ్ర ఇబ్బందులు

### ప్రతి అర్ధ గంటకు వచ్చిపోయే రైళ్లు

### పట్టణ వాసుల ఆకాంక్ష నెరవేరేదిఎప్పటికీ?



నేటి శుభోదయ వికారాబాద్ 26 ఫిబ్రవరి : జిల్లా కేంద్రంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న వికారాబాద్ పట్టణంలో రైల్వే గేట్ల సమస్య ప్రజల రోజువారీ జీవితంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా వికారాబాద్--తాండూరు ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే గేటు మరియు రామయ్యగూడ రైల్వే గేటు తరచుగా మూసివేయబడటం వల్ల పట్టణ రవాణా వ్యవస్థ దాదాపు స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. రైళ్ల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ప్రతి అరగంటకోసారి గేట్లు మూసివేయబడడం సాధారణమై, వాహనదారులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితి వల్ల రహదారిపై భారీగా వాహనాల క్యూలు ఏర్పడి ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. తాండూరు వైపు ప్రయాణించే వారు, అలాగే పట్టణంలోకి వచ్చే ప్రజలు సమయానికి తమ గమ్యస్థానాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు కార్యాలయాలకు ఆలస్యంగా చేరుకోవడం, విద్యార్థులు విద్యాసంస్థలకు సమయానికి హాజరు కాలేకపోవడం వంటి సమస్యలు ప్రతిరోజూ ఎదురవుతుండటం ప్రజల్లో అసహనాన్ని పెంచుతోంది. అత్యంత ఆందోళన కలిగించే అంశం అత్యవసర వైద్య సేవలపై పడుతున్న ప్రభావం. జిల్లా ప్రధాన ఆసుపత్రి ఈ రహదారి సమీపంలో ఉండటంతో వివిధ మండలాల నుంచి వచ్చే రోగులు రైల్వే గేటు వద్ద నిలిచిపోవాల్సి వస్తోంది. అంబులెన్సులు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుని అత్యవసర సేవలు ఆలస్యం కావడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ దృశ్యాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. జిల్లా ప్రధాన పట్టణంగా అభివృద్ధి చెందుతున్న వికారాబాద్‌లో ఇలాంటి కీలక సమస్య ఇంకా కొనసాగడం ప్రజలకు నిరాశ కలిగిస్తోంది. పాలకులు మారుతున్నప్పటికీ, ప్రజల మౌలిక అవసరాలైన సౌకర్యాలు మాత్రం ఇంకా అందుబాటులోకి రాకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రైల్వే గేటు వద్ద ఓవర్‌బ్రిడ్జ్ లేదా అండర్‌పాస్ నిర్మాణం వంటి శాశ్వత పరిష్కారం కోసం ప్రజలు



ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులు, సమయ నష్టం, అత్యవసర సేవల ఆలస్యం వంటి సమస్యలు తొలగి పట్టణం సౌకర్యవంతంగా మారాలని ప్రతి వికారాబాద్ వాసి ఆకాంక్షిస్తున్నాడు. ఈ సమస్యకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం లభిస్తుందా అనే ప్రశ్న ప్రజల మనసుల్లో ఇంకా సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉంది.

## ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 20 26 క్రీడల్లో అద్భుతంగా రాణించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### జావెలిన్ త్రో, షాట్ పుట్, టెన్నిస్ టీకిల్ బాల్,షటిల్ లో గెలుపు

### టెన్నికాయిట్ మ్యూజికల్ చైర్ లో రన్నర్ గా నిలిచిన ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి

### అద్భుతంగా క్రీడల్లో రాణించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించిన సహచర మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు, సహచర జట్టు సభ్యులు



అమరావతి,పుట్టపర్తి, నేటి శుభోదయ ::: ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 క్రీడల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అత్యంత అద్భుతంగా రాణించారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ లో గురువారం నిర్వహించిన జావిలిన్ త్రో క్రీడలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మిగతా సహచర మహిళా ప్రజా ప్రతినిధుల కంటే అధిక దూరానికి విసిరి ప్రథమ స్థానంలో నిలిచారు. మ్యూజికల్ చైర్ లో ఉత్కంఠంగా సాగిన ఈ పోటీలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి విన్నర్ గా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రన్నర్ గా నిలిచారు. టెన్నికాయిట్ క్రీడలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రావణి మధ్య పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలో బండారు శ్రావణి విన్నర్ గా నిలిచారు. టెన్నిస్ లో డబుల్స్ లో సింగనమల ఎమ్మెల్యే శ్రావణి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఒక టీమ్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, సూళ్లూరు పేట ఎమ్మెల్యే విజయశ్రీ ప్రత్యర్థి జట్టుగా ఆడారు. ఈ పోటీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బండారి శ్రావణి జట్టు గెలుపొందింది. టికిల్ బాల్ క్రీడలో ఎమ్మెల్యే సిందూర రెడ్డి ,బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,విజయశ్రీ లతో కలిసి పోటీ ఆసక్తికరంగా సాగింది. ఈ పోటీలో బండారు శ్రావణి , పల్లె సిందూరారెడ్డి లు గెలుపొందారు. ఈ శాసనసభ క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా అత్యంత ప్రతిభను కనబరుస్తూ వివిధ క్రీడల్లో అద్భుతంగా రాణించి ప్రథమ స్థానంలో నిలిచారు. క్రీడల్లో రాణిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని సహచర మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు సహచర జట్టు సభ్యులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.









## ప్రత్యామ్నాయం చూపకుండా పేదల ఇళ్ల కూల్చివేత దారుణం

### బాధితులకు మాల మహానాడు అండగా ఉంటుంది

### మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య




ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమమే ధ్యేయమని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వ అసలు స్వరూపం ఖమ్మం నగరంలో బయట పడిందని మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య అన్నారు. ఖమ్మం అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న భూదాన్ నిర్వాసితులను గురువారం పేరం మల్లయ్య కలసి పరామర్శించారు. వారి దీనస్థితిని చూసి చలించిపోయిన పేరం మల్లయ్య బాధితుల బాధలను అడిగి తెలుసుకున్నారు. నిరుపేదలను ఇలా అర్థాంతరంగా గెంటివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కష్టకాలంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు వారికి పూర్తి అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ఆయన బాధితులకు కొండంత భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలు గత 14 సంవత్సరాలుగా భూదాన్ కాలనీలో నివాసం ఉంటున్న ఇళ్లను, వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా రాత్రికి రాత్రే అధికారులు నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయడం దారుణమైన విషయం అన్నారు. కారుణ్యం లేకుండా చేసిన ఈ అమానుష చర్యతో పసిపిల్లలు, వృద్ధులతో సహా వందలాది మంది అభాగ్యులు కట్టుబట్టలతో రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్లుగా ఒకే చోట స్థిరపడి, రోజువారీ కూలి చేసుకుంటూ బతుకుతున్న వారిని కనీస మానవత్వం లేకుండా ఎలా గెంటివేస్తారని ఆయన ప్రశ్నించారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన ప్రభుత్వమే, ఉన్న ఆ కాస్త గూడును లాక్కోవడం దారుణమన్నారు. ఆక్రమణల పేరుతో ఇళు కూల్చేముందు వారికి కనీస పునరావాసం కల్పించాలన్న సోయి అధికారులకు లేకపోవడం సిగ్గుచేటన్నారు. నిరాశ్రయులైన కుటుంబాలకు తక్షణమే ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడంతో పాటు, ఏమాత్రం జాప్యం చేయకుండా అసలైన నిరుపేదలకు పక్కా గృహాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా, వాస్తవంగా ఇళ్లు కోల్పోయిన అసలైన పేదలందరికీ వంద శాతం న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచించారు.

## కుమ్మెర ఘటనలో నిందితులను శిక్షించాలి మండలకేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం (నేటిశుభోదయ)ఫిబ్రవరి26.: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో రజక కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పాప మృతి చెందడాన్ని నిరసిస్తూ ధర్పల్లి మండలకేంద్రంలో బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం రాత్రి మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

శుక్రవారం - 27 - ఫిబ్రవరి - 2026

## రోడ్డు భద్రత అనేది సమాజం లోని ప్రతి ఒక్కరి బాధ్యత



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండలం పరిధిలోని వాల్మీకి చౌరస్తా రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత చిన్నంబావి మండల ఎస్సై ఏ నాగరాజు రోడ్డు ప్రమాదాల నివారణ అనేది కేవలం పోలీసుల పని మాత్రమే కాదని. అది ప్రతి పౌరుడి బాధ్యత అని మండల ఎస్సై నాగరాజు అన్నారు. ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని వా హానదారుల్లో అవగాహన కల్పించేందుకు ఆయన ప్రత్యేక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రధానంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా నాన్యమైన హెల్మెట్ ధరించాలి. ఇది ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ పాయం నుండి 80% కాపాడుతుంది. మద్యం సేమించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు మద్యం సేమించి వాహనం నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు పిల్లలకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని. లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. అతివేగం వద్దు వేగం కన్నా ప్రాణం ముఖ్యం. అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి నిబంధనల ఉల్లంఘించే వారి పై చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై నాగరాజు హెచ్చరించారు సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు



## చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో
# ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన
### రూ. 4.85 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



అశ్వరావుపేట, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మె ల్యే జారే ఆదినారాయణ గురువారం చంద్రుగొండ, అన్నపు రెడ్డిపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. సుమారు 4 కోట్ల 85 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, సంక్షేమ పథకాల పంపిణీ మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 8 గంటల నుండి ఎ మ్మెల్యే చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు, గుర్రంగూడెం, వెంక టయ తండా, పోకలగూడెం, గాను గపాడు, రావికంపాడు గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణం, ఎస్ హెచ్ జి భవనాల ప్రారంభం, ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత మద్దుకూరు దామర చర్ల, చంద్రుగొండ, తిప్పనపల్లి తుం గారం , రేపల్లెవాడ గ్రామా ల్లో పర్యటించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. బూరుగుడేం (యర్రగుంట) గ్రామంలో జరిగిన శ్రీ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యర్ర గుంట, అన్నపురెడ్డిపల్లి రైతువేదికల వద్ద ఏర్పాటు చేసిన సభల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను స్వయంగా పంపిణీ చే శారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం అన్నపురెడ్డిపల్లి లో జరిగిన బంజారాల ఆరా ధ్య దైవం శ్రీ సద్గురు సంత్ సేవా లా ల్ మహారాజ్ 287వ జయంతి ఉ త్సవాల్లో పాల్గొని, భోగ్ భండార్ కార్యక్రమంలోభాగస్వాములయ్యారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజా ప్ర తినిధులు మండల అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో గుడ్ ఇయర్ టైర్ల ఆటో కేర్ షో రూం ను ప్రారంభించిన
### డాక్టర్ తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ప్రో ప్రైటర్ రావులపాటి నిఖిల్






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల మమత మెడికల్ కాలేజ్ రోడ్ లో సీత మోటార్స్ కు ఎదురుగా గుడ్ ఇయర్ ఆటోకేర్ ఫోర్ వీల్స్ మరియు టైర్ షో రూం ను, ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ మొదటగా రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ మొదట గా ప్రోప్రైటర్ రావులపాటి నిఖిల్ కు శుభాకాంక్షలు తెలుపుతూ ఆటో మొబైల్ రంగం లో నెంబర్ వన్ కంపెనీ అయిన గుడ్ఇయర్ ఆటోకేర్ షో రూమ్ ఇప్పుడు మన ఖమ్మం కి రావడం చాలా సంతోషంగా ఉంది. వెహికల్స్ కి మంచి మైలేజ్, ఫ్యూయల్ ఎఫిషియన్సీ, కంఫర్ట్ లెవెల్ ఉన్న టైర్స్ ఇప్పుడు గుడ్ఇయర్ ఆటో కేర్ వీల్స్ లో అందుబాటులో ఉన్నాయి, కావున మన ఖమ్మం ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు అని, ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుడ్ఇయర్ ఆటోకేర్ కంపెనీ ప్రతినిధులు, డెన్నిస్ డానియల్, పీయూష్ కె పడ్గిల్, వి.నాగరాజు, బి.నరేందర్ రాజు, మరియు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుబ్బల సౌజన్య, కార్పొరేటర్ చావా నారాయణ, ఏ.ఎం.సి చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, సిటీ కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్, రావులపాటి శ్రీనివాసరావు, సీత మోటార్స్ కిషోర్, కృషి ఆటో వర్క్స్ హలీం, కారు ఏసీ వర్క్స్ మహేష్, ఏలూరు రవికుమార్, దొడ్డ ప్రవీణ్, సిరిపురపు సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన
### - వంగపల్లి అంజయ్య స్వామి.



గజ్వేల్, 26 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: జనగామ పట్టణ కేంద్రంలోని తులిప్స్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో గురువారం రోజున పిరమిడ్స్ స్పిర్చువల్ సొసైటీస్ మూమెంట్ జనగామ జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ జనగామ మండల విద్యాశాఖ అధికారి వంగాల రాజేందర్- హేమలత మనుమడు వంగాల రాకేష్ - శ్రీ శరణ్య కనిష్ట పుత్రుడు శివాన్ష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపకులు చిన్నారి శివాన్ష్ ను అలాగే పిరమిడ్స్ స్పిర్చువల్ సొసైటీస్ మూమెంట్ జనగామ జిల్లా అధ్యక్షులు వంగాల హేమలత - రాజేందర్ లను శాలువతో సత్కరించి, అమ్మవారి మెమొంటో అందజేశారు. ఈసందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో యాదాద్రి మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, బి శ్యాంసుందర్, బి వీరేష్, బి అమర్నాథ్, కొత్త ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మైలారం నూతన పంచాయతీ కార్యదర్శికి ఘనస్వాగతం
### వీడ్కోలు పలికిన పాలకవర్గం.. సుప్రజ సేవలు అమోఘం: సర్పంచ్



గజ్వేల్ నియోజకవర్గం 26 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : వర్గల్ మండలం మైలారం గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన శ్రీకాంత్‌కు గ్రామ పాలకవర్గం ఘనస్వాగతం పలికింది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు.

**మాజీ కార్యదర్శికి ఘన వీడ్కోలు:**



ఇదే క్రమంలో బదిలీపై వెళ్తున్న గ్రామ కార్యదర్శి సుప్రజకు పాలకవర్గం ఘనంగా వీడ్కోలు పలికింది. గత ఐదు సంవత్సరాలుగా మైలారం గ్రామ అభివృద్ధిలో ఆమె పోషించిన పాత్రను సర్పంచ్ కొనియాడారు. నిబద్ధతతో పనిచేస్తూ, గ్రామ ప్రజలతో మమేకమై ఆమె అందించిన సేవలు మరువలేనివని వారు పేర్కొన్నారు. అనంతరం సుప్రజను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

**అభివృద్ధే లక్ష్యంగా ముందుకు:**

నూతన కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ. అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డేపల్లి లో వైభవంగా
## శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం



గజ్వేల్, 26 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వీరభద్రస్వామి దేవాలయ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, గ్రామ యువకుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. వార్షికోత్సవాల్లో భాగంగా ఆలయంలో నిర్వహించిన శ్రీ ప్రసన్న వీరభద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, భక్తుల జయజయధ్వానాలతో స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేణుక రాజా గౌడ్,ఉప సర్పంచ్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు గంగాధర్ శర్మ, మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే ఈ వార్షికోత్సవాలు గ్రామస్తులందరి సహకారంతో ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నాము. స్వామి వారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరిపించాము. యువకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు సమన్వయంతో పనిచేసి ఈ వేడుకలను దిగ్విజయం చేసినందుకు ధన్యవాదాలు. వార్షికోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో
# వార్షిక బ్రహ్మోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 26 (నేటి శుభోదయ)అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి... బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు ఉదయం శ్రీమహావిష్ణు అలంకారంలో స్వర్ణ గరుడ వాహనసేవపై ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు యాదగిరిశు డు...శ్రీమహావిష్ణుమూర్తి అలంకారంలో స్వర్ణ గరుడ వాహనంపై ఆలయ తీరు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేసాడు లక్ష్మీ నరసింహుడు...వజ్ర వైఢూర్యాలు ధరించిన లక్ష్మీ సమేత నరసింహుడు ఆలయ తిరుమాడవీధులో ఊరేగుతూ దగదగ మెరిసిపోయారు...నరసింహ నమస్మరణ తో కోలాటాలు,భక్తి భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామి వారి సేవ కన్నుల విందుగా సాగింది..సేవ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,ఆలయ ఈఓ భవాని శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి,ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు...రాత్రి లక్ష్మీ నరసింహుడి దివ్య విమాన రథోత్సవం జరగనుంది.



## కవిత డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం







ఖమ్మం, నేటి శుభోదయ ::: గురువారం ఖమ్మంలో స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల కాళోజి నారాయణరావు సెమినార్ హాల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కంప్యూటర్ డిపార్ట్మెంట్, ఐ క్యు ఏ సి ఆధ్వర్యంలో అప్లికేషన్స్ ఆఫ్ ఏఐ ఇన్ డైలీ లైఫ్ అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్.కే భగవాన్ (కే ఎల్ యూనివర్సిటీ ) విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మన నిత్య జీవితంలో ఏఐ అప్లికేషన్స్ గురించి అందులో వస్తున్న మార్పులను వివరించారు. ఏ ఐ ఎలా ఉపయోగించాకోవాలో వివరించారు. రానున్న రోజుల్లో ఏఐ ఉపయోగం బాగా విస్తృతం అవుతుందని కాబట్టి అందరూ ఏ ఐ గురించి అవగాహన పెంచుకొని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్. కె.వి.రమణారావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.సి.హెచ్ ఆంజనేయులు,ఫిజిక్స్ విభాగాధిపతి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్.ఎం. రంగారావు,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి బి.మురళీకృష్ణ, ఐ క్యు ఏ సి కో-ఆర్డినేటర్ అజయ్ కుమార్ చైతన్య అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన టెక్నాలజీ తోనే అవగాహన

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ఆధునిక పరిజ్ఞానం పేరిట అమలవుతున్న నూతన టెక్నాలజీ వల్ల భవిష్యత్ కాలంలో ఇప్పుడు చేస్తున్న ఉద్యోగులను తీసివేసి ఈ టెక్నాలజీ ఉపయోగించడం వల్ల కొందరు ఉద్యోగులు రోడ్ల పైన పడే అవకాశం ఉంది. భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కొరవడి అవకాశం ఉంది. భారతదేశం వంటి జనాభా కలిగిన దేశాలకు ఈ టెక్నాలజీ వల్ల ప్రమాదం ఏర్పడుతుంది. మ్యాన్ పవర్ తో పని చేసే అనేక సంస్థలలో ఉద్యోగాలు తొలగించబ డుతున్నాయి. వాటి ఏఐని ఉపయోగించాలని ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఉద్యోగాలకు ప్రమాదాల ముప్పు అధికం కావున అధిక జనాభా గలిగిన మన దేశం కు ఇటువంటి టెక్నాలజీ అవసరం లేదని చెప్పవచ్చు. ఏదో అత్యవసర సర్వీసులకు ఉపయోగిస్తే తప్ప మిగతా ప్రతిచోట ఇది ఉపయోగిస్తే ఉద్యోగ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఈ ప్రభావం సమాజంపై తీవ్రతను చూస్తుంది. రానున్న తరాల యువతపై ఈ ప్రభావం వల్ల నిరుద్యోగం తెచ్చి మరో ప్రమాదం ఉంది. కావున ఏఐని భారత దేశంలో ప్రవేశించకుండా ప్రవేశిస్తే ఏదో ఒకచోట అత్యవసరానికి ఉపయోగించాలి తప్ప ప్రతిదానికి దీనిని ఉపయోగిస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయి. ప్రతిపక్షాలు మేధావులు అధికారులు ఉన్న ప్రభుత్వాలు ఆతితోచి ఏఐను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి .

## సహాదేవి సముద్రం చెరువు కట్టపై
# మందు బాబుల స్వైర విహారం
### చెరువు నీటి విడుదల గేటు వాల్ పై మద్యం సీసాలు పగలగొట్టడం దారుణం!



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి



మండలం వెల్జాల్ గ్రామ సహదేవి సముద్రం చెరువు ఈ సంవత్సరం పూర్తిగా నిండి అదుగు పారింది.చెరువుకు దిగువగా ఉన్న పంట పొలాలకు చెరువు నుండి నీటిని విడుదల చేయడం జరిగింది. అయితే చెరువు నీటి విడుదల చేసే గేట్ వాల్ దగ్గర గుర్తుతెలియని దుండగులు మద్యం తాగి అక్కడే మద్యం సీసాలను పగలగొట్టడం జరిగింది.తాడు సహాయంతో గేటు వాల్ ను విడుదల చేసే ప్రదేశంలో మద్యం సీసాలు పగలగొట్టడంతో నీటి విడుదలకు అంతరాయం ఏర్పడింది. ఇలాంటి దుత్సాహసానికి ఒడిగట్టిన దుండగులను వెంటనే శిక్షించాలని రైతులు వాపోతున్నారు. చెరువుకు దిగువన సుమారు 2000 ఎకరాలలో సాగు చేసిన రైతన్నలు. ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## నేత్రదానం మహాదానం
## కన్నుమూసినా, వెలుగులు పంచిన నేతి వసంత





గజ్వేల్, 26 ఫిబ్రవరి 2026: నేటి శుభోదయ: మృత్యువులోనూ మరో ఇద్దరికి చూపునిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు గజ్వేల్ పట్టణానికి చెందిన నేతి వసంత, ప్రముఖ వ్యాపారవేత్త నేతి ప్రభాకర్ సతీమణి అయిన వసంత గారు అకాల మరణం చెందడం పట్టణంలో విషాదం నింపింది. అత్యంత బాధాకరమైన సమయంలోనూ ఆమె కుటుంబ సభ్యులు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. లోకానికి వెలుగునిచ్చే ఉద్దేశంతో ఆమె నేత్రాలను దానం చేయడానికి అంగీకరించారు. సమన్వయం: స్థానిక లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ ప్రతినిధి నంగునూరి సత్యనారాయణ ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. సేకరణ: లోకనేత్ర ట్రస్టుకు చెందిన గజ్వేల్ ఐ హాస్పిటల్ బృందం సకాలంలో చేరుకుని నేత్రాలను సేకరించారు. స్ఫూర్తి: పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా సామాజిక బాధ్యతతో నేత్రదానానికి ముందుకు వచ్చిన ప్రభాకర్ గారి కుటుంబాన్ని పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు అభినందించాయి. “నేత్రదానం మహాదానం” అనే నినాదాన్ని నిజం చేస్తూ, వసంత గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, మరో ఇద్దరి కళ్ళలో వెలుగుగా జీవించే ఉంటారని నంగునూరి సత్యనారాయణ పేర్కొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాలు
### త్రిశక్తి అమ్మవార్లకు బోనాలు సమర్పించిన మహిళా మణులు
### అంగరంగ వైభవంగా పలరం బండి తొట్టెల ఊరేగింపు



గజ్వేల్, 26 ఫిబ్రవరి 2026 : నేటి శు భోదయ సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశక్తి ఆలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు, నిత్య మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ వార్షికోత్సవాలలో భాగంగా గురువారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో త్రిశక్తి ( శ్రీ పెద్దమ్మ తల్లి, శ్రీ మహంకాళి, శ్రీ పోచమ్మ తల్లి ) అమ్మవార్లకు అంగరంగ వైభవంగా శివసత్తుల నాట్యాలతో, పోతురాజుల విన్యాసాలతో బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచే జరుగుతుందని, త్రిశక్తి ఆలయ ఉత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవార్లకు బోనాలు సమర్పించడం జరిగిందని, అమ్మవార్ల ఆశీస్సులు, దీవెనలు అందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అంగరంగ వైభవంగా పలారం బండి, తొట్టెల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కోట్పల్లినాగసమందర్ వద్ద హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం
### మంజూరు చేయించిన స్పీకర్,- గడ్డం ప్రసాద్ కుమార్



నేటి శుభోదయ వికారాబాద్ 26ఫిబ్రవరి : వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్ నుంచి కోట్‌పల్లి వెళ్లే ప్రధాన మార్గంలో నాగసమందర్ వద్ద ఉన్న కోట్‌పల్లి వాగుపై నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ రూ.27.50 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగింది ప్రస్తుతం ఆ వాగుపై ఉన్న లో లెవల్ బ్రిడ్జి వర్షాకాలంలో తీవ్ర సమస్యలకు కారణమవుతోంది. భారీ వర్షాలు పడినప్పుడు వాగులో నీటి మట్టం పెరిగి బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహించడం వల్ల ప్రజలు రాకపోకలకుతీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు మరియు అత్యవసర సేవలు పొందాల్సినవారు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని సందర్భాల్లో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడం వల్ల గ్రామాల మధ్య సంబంధాలు కూడా తాత్కాలికంగా తెగిపోతున్నాయి. ఈ పరిస్థితిని గమనించిన గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి శాశ్వత పరిష్కారంగా నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత వర్షాకాలంలో కూడా నీరు బ్రిడ్జిని దాటకుండా రాకపోకలు నిరంతరాయంగా సాగుతాయి. దీంతో రహదారి భద్రత పెరగడంతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలు, వ్యవసాయ రవాణా మరియు గ్రామాల మధ్య అనుసంధానం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఎన్నో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ధారూర్ మరియు కోట్‌పల్లి మండలాల ప్రజలు గడ్డం ప్రసాద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620